
ఏప్రిల్ 2003 Rs. 10/-

చందమామ




PARLE
50p. only
అందిస్తున్నాం పార్లే స్మూదీస్.
రియల్ స్మూద్ కేండీస్.
పార్లేవారి కొత్త కేండీ, స్మూదీస్ యొక్క సుగమమైన రుచిని అనుభవంలోకి తెచ్చుకోండి.
అవి క్రీమీ మరియు 5 జ్యూసీ రుచుల్లో వస్తాయి. ఆ ఉత్సాహాన్ని రుచిచూడండి.
smoothies
స్మూథ్ ఖచ్చితంగా స్మూథ్
Juicee
smoothies
ఆరెంజ్
స్ట్రాబెరి
బ్లాక్ కరంట్
గ్రీన్ ఏపిల్
ఖట్టా మేంగో*
Creamee
smoothies
బటర్‌స్కాచ్
* M.R.P. Inclusive of all taxes for net weight 2.5gms.
Grey Worldwide PP.01.03 T


PIRANHA
ACTIVE
CADET HX
YANKEE
ROBO COP
HERO
Heroes start early.
Ride, race, take a tumble or even take a fall.
Because it's never too early to be a hero.
HERO CYCLES









ఈ సంచికలో ...

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20
Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal, Chennai - 600 097
E-mail : subscription@chandamama.org

చందా
ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు
పన్నెండు సంచికలు రూ: **900**
ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 120లు
చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారాగానీ,
మనిఆర్డర్ ద్వారాగానీ
'చందమామ ఇండియా లిమిటెడ్'
పేరిట పంపండి.

ఈ పత్రికలో ప్రకటనల
కోసం సంప్రదించండి:

చెన్నయ్
ఫోన్ : 044-2231 3637,
2234 7399

ఢిల్లీ
మోనా భాటియా
ఫోన్:011-651 5111/
656 5513/656 5516

ముంబాయి
షకీల్ ముల్లా
మొబైల్ :**98203-02880**
ఫోన్ : 022-266 1599/266
1946/265 3057

వ్యవస్థాపకులు
బి.నాగిరెడ్డి - చక్రపాణి

వివేకవంతులైన పౌరుల ఆవశ్యకత!

మతం అన్నది ఒక జీవనవిధానం; అందువల్ల అది కేవలం వ్యక్తిగతమైనది! అంతటితో ఆగితే ఏ సమస్యా ఉండదు. అయితే, మతాలు సాధారణంగా వాటి పేర్లతో, వాటిని అనుసరించే ప్రజాసమూహాల పేర్లతో గుర్తింపబడుతున్నాయి. వివిధ మతాలు - అవి ఏర్పడిన ప్రాంతాలకు అనుగుణంగా వివిధ విశ్వాసాలు, విభిన్న జీవనవిధానాలు, సంకేతాలు, ఆచార సంప్రదాయాలు కలిగిఉన్నాయి. దురదృష్టవశాత్తు వీటిని ఆసరాగా తీసుకుని కొందరు సంకుచిత స్వభావులు ఇతర మతాల సంప్రదాయాలపట్ల అసహనాన్ని కనబరుస్తున్నారు. అది మతాలమధ్య పరస్పర విద్వేషాన్నీ, శత్రుత్వాన్నీ పెంచుతున్నది. శాంతియుత సహజీవనం సాగిస్తూన్న మామూలు ప్రజల జీవితాలలో, తీవ్రవాదులు మతం ముసుగులో కలహాల చిచ్చు రగిలిస్తున్నారు!

ఇటీవల ముంబాయికిచెందిన ఒక విద్యార్థి మన రాష్ట్రపతి డా. అబ్దుల్ కలాంను, ''మత కలహాలను ఎలా అరికట్టగలం?'' అని ప్రశ్నించాడు. అందుకు రాష్ట్రపతి ఇలా సమాధానం ఇచ్చారు: ''పెరుగుతూన్న మతకలహాలను అరికట్టేస్థాయికి మతం- ఆధ్యాత్మికశక్తిగా పరిపక్వం కావాలి; పరిణతి చెందాలి. అప్పుడే మత కలహాలతోపాటు అభివృద్ధిపరమైన తేడాలను కూడా తొలగించగలం. ఇందుకు విజ్ఞతగల వివేకవంతులైన పౌరుల ఆవశ్యకత ఎంతయినా ఉంది. పాఠశాలలలో మానవతా విలువలను ప్రబోధించే పాఠ్యాంశాలతోనే అలాంటి పౌరులను తయారుచేయగలం!''

సర్వం దైవస్వరూపం అన్న ఉదాత్త భావంతో - మనిషిని సంస్కరించి సన్మార్గంలో నడిపించడంలోనూ, మనుషులలో సంఘీభావంతో కూడిన మానవతా విలువలను పెంపొందించడంలోనూ మతం రెండు మూడు వేల సంవత్సరాలకు పూర్వమే మహోన్నత పాత్ర వహించిందన్న సత్యం, మన చరిత్ర పుటలను తిరగవేస్తే తేటతెల్లమవుతుంది. ఈనాటి విద్యార్థులు, భావిపౌరులుగా శాంతి సామరస్యాలు నెలకొన్న, మానవత్వం పరిమళించే నూతన సమాజాన్ని నిర్మించగలరని చందమామ కాంక్షిస్తున్నది!

సంపాదకుడు : విశ్వం
Visit us at : http://www.chandamama.org



హీరోస్ ఆఫ్ ఇండియా క్విజ్‌లో పాల్గొని ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకోండి!

హీరోస్ ఆఫ్ ఇండియా - 19

కొందరు మునులు, మహర్షుల గురించి ఇక్కడ ప్రస్తావించాం. వారిలో ఎందరిని గురించి మీకు తెలుసో చూద్దామా?

అన్నీ సరైన సమాధానాలు గల మూడు ఎంట్రీలు సైకిళ్ళను బహుమతులుగా అందుకుంటాయి!*



1. నేను సంస్కృతంలో ఆదికావ్యాన్ని రచించాను. నా పేరేమిటి?

---

2. మొదట నేనొక రాజుగా ఉండి, ఆ తరవాత మహర్షిని అయ్యాను. అవునూ, నా కుమార్తె శకుంతల మీకందరికీ తెలుసు కదా? నా పేరు ఏమిటి?

---

3. వింధ్యపర్వతం తలవంచేలా చేశాను. ఆ తరవాత దక్షిణాపథానికి వచ్చి ఇక్కడే స్థిరపడ్డాను. నేనెవరిని?

---

4. నేను మహాభారత గ్రంథకర్తను. వేదాలను విభజించి, పురాణాలను రచించాను. నా పేరు ఏమిటి?

---

5. నన్ను బ్రహ్మపుత్రునిగా చెబుతారు. నేను శ్రీరామచంద్రుడికీ, ఆయన సోదరులకూ గురువును. నా పేరేమిటో తెలుసా?

ప్రతి ప్రశ్నకు దిగువ చుక్కలతో చూపినచోట మీ సమాధానాలను స్పష్టంగా రాయండి. ఈ ఐదుగురిలో మీకు చాలా ఇష్టమైన మహర్షి ఎవరు? ఎందుకు? అన్న వివరాలను పది పదాలకు మించకుండా రాయండి.

నా అభిమాన మహర్షి: ....

....

పాల్గొనేవారి పేరు: ....

వయసు: .... తరగతి: ....

చిరునామా: ....

....

పిన్: .... ఫోన్: ....

పాల్గొనేవారి సంతకం: ....


తల్లి/తండ్రి సంతకం: ....

వివరాలన్నీ పూర్తిగా నింపాక, ఈ పేజీ కత్తిరించి 2003 మే 5వ తేదీలోగా అందేలా ఈ చిరునామాకు పంపండి:

హీరోస్ ఆఫ్ ఇండియా క్విజ్-19
చందమామ ఇండియా లిమిటెడ్
82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ
ఈక్కాట్టుత్తాంగల్, చెన్నయ్-600 097.

సూచనలు:

1. 8-14 ఏళ్ళ లోపు వయసు పిల్లలందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చు.
2. ఈ పోటీకి వచ్చే అన్నిభాషల ఎంట్రీల నుంచి ముగ్గురు విజేతలు ఎంపిక చేయబడతారు. విజేతలు వారికి తగిన సైజు సైకిళ్ళు అందుకుంటారు. సరైన సమాధానాలుగల ఎంట్రీలు ఒకటికన్నా ఎక్కువగా వచ్చినట్లయితే, నా అభిమాన హీరో వివరణ ఆధారంగా విజేతలు ఎంపిక చేయబడతారు.
3. న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.
4. ఈ విషయంగా ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపబడవు.
5. విజేతలకు విషయాన్ని పోస్టుద్వారా తెలియజేస్తాము.





శిల్పసుందరి

దేవగిరిని పాలించే చంద్రశేఖర మహారాజు, సమర్థవంతుడైన పాలకుడేగాక చక్కని కళాహృదయుడు కూడా. ఆయన ఎంతోమంది కళాకారులను ఆదరించి పోషించేవాడు. దేశదేశాల నుంచి ఎన్నో కళాఖండాలను సేకరించి, తన కళామందిరంలో భద్రపరిచాడు. ఆ కళాసంపదను వందల సంఖ్యలో సందర్శకులు సుదూరప్రాంతాల నుంచి వచ్చి, మహారాజు కళాపిపాసను కొనియాడి వెళ్ళేవారు.

మహారాజు, తన కళామందిరం అభివృద్ధికి, ఇతర కార్యక్రమాల నిర్వహణకు, ఒక మంచి కళాకారుడిని అధికారిగా నియమించదలచాడు. ఆ విషయాన్ని రాజ్యంలోని నలుమూలలా చాటింపు వేయించాడు.

ఈ చాటింపు విని ఎంతోమంది కళాకారులు వచ్చారు. మహారాజు వారిని ప్రశ్నించీ, ఇతరత్రా వారి నైపుణ్యాన్ని పరీక్షించీ, ముగ్గురిని ఎంపిక చేశాడు. వారు మాధవుడు, సాగరుడు, ఆనందుడు. వీరిలో ఒకరి ఎంపిక జరగవలసి వున్నది.

మహారాజు, ఆ ముగ్గురికీ కళామందిరంలోని ఒక శిల్పసుందరిని చూపి, "ఎవరు ఎక్కువ మూల్యం చెల్లిస్తే, వారు శిల్పసుందరిని తమ సొంతం చేసుకోవచ్చు," అన్నాడు.

అప్పుడు మాధవుడు, "మహారాజా! ఈ శిల్పసుందరి కోసం, నా యావదాస్తినీ సమర్పించుకుంటాను!" అన్నాడు ఆతృతగా.

సాగరుడూ అదే ధోరణిలో మాట్లాడాడు. కాని, ఆనందుడు మాత్రం, "మహారాజా! కళ అనేది అందరికీ ఆనందాన్ని పంచడం కోసం. ఆ ఆనందం ఏ ఒక్కరికో పరిమితం కాకూడదు. ఈ శిల్పసుందరి ఇక్కడి మందిరంలోనే వుంటే, నిత్యమూ వందల మందికి ఆనందానుభూతిని చేకూరుస్తుంది!" అన్నాడు.

మహారాజు సంతోషంగా ఆనందుడి భుజం తట్టి, "నిజమైన కళాకారుడివి!" అంటూ అతణ్ణి కళామందిరంలోకి తీసుకుపోయాడు.

– యస్. ఆనందరావు



పిశాచాల పుణ్యం

పూర్వం గోపవరం అనే పల్లెలో మాధవుడనే పద్ధెనిమిదేళ్ళ వయసువాడుండేవాడు. వాడు చాలా మంచివాడు. తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అనుకునేటంత అమాయకుడు. చిన్నప్పుడే తల్లీతండ్రీ పోగా, వాణ్ణి అవ్వ పదేళ్ళ వయసుదాకా సాకి, తనూ కన్ను మూసింది.

అవ్వ పోయాక పూర్తిగా దిక్కులేనివాడైన మాధవుడు, పల్లెలోని నాలుగైదు కలిగిన కుటుంబాలకు, ఓపినంత చాకీరీ చేస్తూ, వాళ్ళ పశువులను పల్లెకు దూరంగా వున్న చిట్టడవి ప్రాంతాన మేపుతూ, వాళ్ళు పెట్టే పట్టెడు మెతుకుల్నే పరమాన్నంగా ఆరగిస్తూ, ఆనందంగా కాలం గడుపుతూండేవాడు.

ఒక రోజున వాడు ఎప్పటిలాగే పాటలు పాడుకుంటూ పశువులతోపాటు అటూ ఇటూ తిరుగుతూండగా, దాపులనున్న ఒక పెద్ద మఱ్ఱిచెట్టుమీద బద్ధకంగా పడుకుని వున్న పిశాచం ఒకటి, కొత్తగా తనతో సావాసానికి వచ్చిన మరొక పిశాచంతో, "ఆ కుర్రవాడి కంఠ స్వరం ఎంత బావుందో విన్నావా? వాడు రోజూ ఇటువేపే వస్తాడు. వాడి పాట వింటూంటే ఆకలిదప్పులుండవనుకో!" అన్నది.

అందుకు కొత్తపిశాచం, "వాడా! వాడు ఈ పక్క పల్లెకుర్రాడే, మాధవుడు. దిక్కూ మొక్కూ లేనివాడు. వాడి కంఠస్వరమే కాదు, మనసు కూడా మహాదొడ్డది. వాడి మంచితనాన్ని అలుసుగా తీసుకుని, వాడిచేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్న మహానుభావులు కూడా లేకపోలేదు," అంటూ, వాణ్ణి గురించిన వివరాలు చెప్పింది.

అంతా శ్రద్ధగా విన్న పాతపిశాచం, "నీ మాటలు వింటూంటే, నాకొక మంచి ఆలోచన

లక్ష్మీగాయత్రి



వచ్చింది. పాపాలుచేసి పిశాచాలమైన మనం, ఈ బతుకునుంచి విముక్తి పొందాలంటే పుణ్య కార్యాలేమైనా చెయ్యాలిగదా!'' అన్నది.

కొత్త పిశాచం సాలోచనగా, ''సరి, వాడికి సాయపడడం ఎలా?'' అని అడిగింది.

పాత పిశాచం ఉత్సాహంగా, ''అదంతా నేచెబుతాగా, రా!'' అంటూ చెట్టుమీది నుంచి కిందికి దూకి ముందుండి దారి తీసింది.

పాత పిశాచం, మాధవుడికి కనిపించేలా బంగారు నాణాలతో నిండిన పట్టుసంచీ నొకదాన్ని పడెయ్యడం చూసి, కొత్త పిశాచం ఏదో అనబోయి ఆగి చూడసాగింది. పాటలు పాడుకుంటూ అటు ఇటూ తిరుగుతున్న మాధవుడు, పిశాచం పెట్టిన సంచిని గమనించి, కుతూహలంగా వెళ్ళి తీసి చూశాడు. వాడు సంచీలో వున్న బంగారు నాణాల్ని చూస్తూనే, ''అయ్యబాబోయ్, ఎన్ని బంగారు నాణాలో!'' అంటూ పెద్దగా అని, ఒక్క క్షణం ఆశ్చర్యపోయి, ''పాపం, ఎవరో పారేసుకుని వుంటారు. గ్రామ పెద్దకు అప్పజెబితే, ఎవరివో కనుక్కుని ఇచ్చేస్తాడు,'' అనుకుంటూ సంచిని తనతలగుడ్డలో చుట్టి, దాన్ని నడుముకు కట్టుకున్నాడు.

ఇది చూస్తూనే పాత పిశాచం ఉస్సురంటూ, ''వీడింత మతిలేనివాడనుకో లేదు! ఇప్పుడీ బంగారమంతా పట్టుకెళ్ళి గ్రామ పెద్దకిస్తాడు కాబోలు,'' అన్నది.

కొత్తపిశాచం నవ్వుతూ, ''నువ్వాసంచీ అక్కడ పెట్టినప్పుడే, ఇలాంటిదేదో జరుగుతుందని అనుమానించాను,'' అన్నది.

''ఇలా అయితే, వీడికి సాయం చేసేదెలా?'' అని అడిగింది, పాతపిశాచం.

''మాధవుడు అంగవికలుడు కాదు. మంచి పనిమంతుడుకూడా. అలాంటివాడికి, ఊరికే బంగారాలూ, భాగ్యాలూ ఇవ్వటమంటే, వాడి మంచితనాన్ని హరించటమే. జీవంలేని మణిమాణిక్యాల తోడుకంటే, మణిపూసలాంటి ఒక్క మనిషితోడు గొప్పదికదా! కష్టానా సుఖానా వాడికి తోడునీడగా వుంటూ, వాడి జీవితాన్ని తీర్చిదిద్ది ఆదరించగల మనిషి తోడు దొరికితే, అది లక్ష బంగారు నాణాల పెట్టు,'' అన్నది కొత్తపిశాచం.

అందుకు పాతపిశాచం కాస్త ఉక్రోషంగా, ''ఇలాంటి నీతులన్నీ నాకూ తెలుసు. ఇప్పుడు వాడికి ఏ రకంగా సాయపడగలమో కాస్త చెప్పు, చాలు,'' అన్నది.

''అంతా చెబుతాగాని, ముందు నువ్వు ఏ ధనికుడి వేషంలోనో వెళ్ళి, ఆ బంగారు నాణాల సంచీ పారేసుకున్నానని చెప్పి పట్టుకురా,'' అన్నది కొత్త పిశాచం.

పాత పిశాచం సరేనని ఆ ప్రకారం చేసి వచ్చాక, ''అయితే విను! మాధవుడున్న

పల్లెలోనే మణి అని ఒక చక్కటి ఒద్దికైన పిల్ల వున్నది. ఆ పిల్ల తండ్రి ఈమధ్యే పోయాడు. ఆమెకు మరి నాలుగు రోజుల్లో మేనమామ కొడుకుతో పెళ్ళి జరగబోతున్నది. పెళ్ళికొడుకు కరుడుకట్టిన జూదరి మాత్రమే. కాక, మొన్ననే ఒక పెద్ద దొంగతనం చేసి తప్పించుకుని పారిపోయివచ్చాడు. మణి,తండ్రికి ఒక్కతేసంతానం కావటంవల్ల ఆస్తికోసం, ఆ పిల్లకు అన్యాయం చేయటానికి సిద్ధపడుతున్నాడు, మేనమామ. ఉన్న ఊళ్ళో అయితే రక్షకభటులు, కొడుకు కోసం రావచ్చునన్న భయంతో పెళ్ళివారు పది రోజుల కిందటే మణి ఇంటికి వచ్చి తిష్ఠవేసుక్కూర్చున్నారు. రక్షకభటులు,దొంగ ఈ పల్లెకే పారిపోయి వచ్చాడని తెలిసి,డొంకమార్గాన వస్తున్నారు. ఇప్పుడు మనం ఇలా చేద్దాం!'' అని, పాతపిశాచం చెవిలో రహస్యంగా ఏదో చెప్పింది.

ఆ మరుక్షణం పిశాచాలు రెండూ, ఇరు మైపులా ముళ్ళపొదలతో క్రిక్కిరిసి వున్న డొంక మార్గంలో, ఒకటి గుర్రంగానూ, మరొకటి భుజాన్నించి వేలాడుతున్న పెద్ద మూటతో అటూ ఇటూ బెదురు బెదురుగా చూస్తూ దొంగలాగానూ ప్రత్యక్షమయినై.

అంతదూరాన చేతిలో వున్న లాఠీలను ఊపుకుంటూ వస్తున్న రక్షకభటులు, గుర్రం,. దొంగరూపాలలో వున్న పిశాచాలను చూస్తూనే, ''ఆహా, దొరికితివిరా, దొంగా! ఏడేడు పధ్నాలుగు స్తంభాల దివానుగారి అంతపెద్ద లోగిలి ఇంట్లోనే జొరబడి దొంగతనం చేస్తావా? సాహసివిరా, ఆగు!'' అంటూ పరిగెత్తి రాసాగారు. గుర్రం రూపంలో వున్న పాతపిశాచం, దొంగ రూపంలో దానిమీదకూర్చుని వున్న కొత్తపిశాచం పల్లెకేసి దౌడుతీయసాగాయి. రక్షకభటులు



వాటిని తరుముకుంటూ వచ్చి పెళ్ళివాళ్ళున్న ఇంటి ఆవరణలో అవి ప్రవేశించగానే, వెనకగా వాళ్ళూ అక్కడికి చేరారు.

ఈ లోపల పాత, కొత్తపిశాచాలు రెండూ తమ రూపాలను మార్చుకుని పెళ్ళికొడుకునూ, అక్కడవున్న ఒక పెద్దముత్తయిదువునూ ఆవహించాయి. రక్షకభటులు పెళ్ళి పందిట్లోకి రావడంచూస్తూనే పెళ్ళికొడుకు రౌద్రంగా, ''మీరెవరు? ఎవరితరఫు బంధువులు?'' అన్నాడు.

ఆ ప్రశ్నకు రక్షకభటుల్లో ఒకడు కోపంగా, ''మేం రక్షకభటులం! దొంగలకూ, తోడుమోతులకూతప్ప అందరికీ బంధువులమే. నువ్వేగదా, రాజులపాలెం కోటప్ప కొడుకు సుందరానివి? దివానుగారింట దొంగతనానిగ్గాను, నిన్ను బంధించి ఆయన దగ్గరకు తీసుకుపోయేందుకు వచ్చాం,'' అన్నాడు.

ఆ మాట వింటూనే సుందరం తండ్రి కోటప్ప, ''నా కొడుకు దొంగంటే నేనొప్పుకోను.

ఏమైనా, ముందు పెళ్ళికూతురు మెడలో ఆ మూడుముళ్ళూ వేయనీయండి. తర్వాత సంగతి మాట్లాడదాం,'' అన్నాడు.

కోటప్ప ఇలా అనగానే భటులిద్దరూ పెద్దగా నవ్వి, ''తండ్రీకొడుకులు దొంగతనాలతో సరిపెట్టుకోక, పెళ్ళి పేరుతో ఒక ఆడపిల్లకు అన్యాయం చేయబోతున్నారన్నమాట! పదండి, ఇక్కడినుంచి!'' అంటూ తండ్రీకొడుకుల మెడలు వంచి పట్టుకుని లాక్కుపోయారు.

క్షణాలమీద పెళ్ళి ఇల్లు ఏడుపులతోనూ, మొత్తుకోళ్ళతోనూ గగ్గోలుగా మారింది. అప్పుడు, పెద్ద ముత్తయిదువను ఆవహించిన కొత్తపిశాచం, పెళ్ళికూతురు మణి తల్లిని ఓదారుస్తూ, ''ఇప్పుడు దుఃఖపడటం ఎందుకు, సంతోషించాలి! తండ్రీకొడుకుల నిజస్వరూపాలు తెలిసిపోయాయి. ముహూర్తకాలం దాటిపోకుండా మణికి అన్నిటా తగిన భర్త కావాలంటే, నా మాట విను. ఎంతో కాలంగా గ్రామంలో అందరి గురించీ ఎరిగిన దాన్ని. పెద్ద ఆస్తిపాస్తులు లేకపోతేనేం, మాధవుడు ఎంత మందిలోనైనా ఎన్నదగ్గ కుర్రాడు. ఒళ్ళొంచి కష్టపడటం తప్పితే, పరాయివాళ్ళ పైసా ఆశించాడా వాడు? వాడికి గనక నువ్వు పిల్లనివ్వు, వాడు మీకు అండ, మీరు వాడికి తోడు. బతుకు ఏ ఒడిదుడుకులు లేకుండా హాయిగా గడిచిపోతుంది. ఏమంటావు?'' అని అడిగింది.

అది విన్న పెళ్ళివారందరూ, కొత్తపిశాచం చెప్పినదాన్ని మెచ్చుకున్నారు. పెళ్ళికూతురు మణి కూడా కళ్ళనీళ్ళు ఒత్తుకుంటూ, ''మాధవుడెంత మంచివాడో నాకు తెలుసు. నన్ను పెళ్ళాడటానికి అతడొప్పుకుంటే, అది నా అదృష్టమనుకుంటాను,'' అన్నది.

పెళ్ళి పందిట్లో ఒకచోట అతిథులకోసం ఏర్పాట్లు చూస్తున్న మాధవుడికి, అక్కడ వున్న పదిమందీ సంగతి చెప్పారు. వాడు క్షణకాలం ఆశ్చర్యంతో బెదురు చూపులు చూసినా, తర్వాత ఆనందంగా మణితో పెళ్ళికి అంగీకరించాడు. గ్రామం వాళ్ళందరూ మాధవుడి పట్ల అభిమానం చూపిస్తూ పూనుకుని, ముహూర్తసమయానికి మణితో, మాధవుడి పెళ్ళి జరిపించారు.

ఇదంతా కళ్ళారా చూసిన పిశాచాలు, ఇన్నాళ్ళకు తామొక మంచిపని చేసి ఎంతో కొంత పుణ్యం సంపాదించుకోగలిగామని చాలా ఆనందించాయి.





మాయాసరోవరం

15

[హంసలరథం మీదికి దాడి వచ్చిన జలవృకరాక్షసులను జయశీలుడూ, అతడి అనుచరులూ ఎదుర్కొని, హతమార్చారు. మాయాసరోవరేశ్వరుడూ, రాజకుమారి కాంచనమాలా రథంమీది నుంచి అరణ్యంలో పడిపోయిన చోట, తెల్లని పొగ లేస్తూండటం చూసి, ముందు నరవానరంమీద సిద్ధసాధకుడూ, ఏనుగు జలగ్రహంమీద మకరకేతూ దారితీయగా అందరూ ఆ ప్రదేశానికి బయలుదేరారు. తరువాత–]

హంసల రథం తలకిందులైనప్పుడు, అందులో నుంచి జారిపడిన మాయాసరోవరేశ్వరుడూ, కాంచనమాలా, రథం తోలేవాడూ–ముగ్గురూ అరణ్యంలో ఒకే ప్రదేశాన కాక, వేరు వేరు ప్రదేశాల్లో పడిపోయారు. అలా పడటంలో మాయాసరోవరేశ్వరుడు నేలను తాకి ప్రాణాలు కొల్పోలేదుగాని చాలా విచిత్రమైన అనుభవానికి మాత్రం గురయ్యాడు.

అతడు హంసలరథం నుంచి పడిన ప్రదేశాన, నరభక్షకులు నివసిస్తున్నారు. వాళ్ళకు అప్పటికి వారం రోజులుగా అరణ్యంలో వేటాడేందుకు ఏ జంతువూ దొరకలేదు. అందుక్కారణం, అక్కడికి చాలా దూరప్రాంతం నుంచి ఆహారం వెతుక్కుంటూ ఒక పులుల గుంపు రావటం! ఆ పులులు కనబడిన లేళ్ళనూ, ఇతర సాధుప్రాణులనూ వెంటబడి తరిమి, దొరికిన వాటిని తినసాగినై. ఆ వేటలో అవి చేసే భయంకర శబ్దాలకు బెదిరి అడవి జంతువులన్నీ దాపులనున్న కొండలు దాటి, అవతలికి పారిపోయినై.

నరభక్షకుల నాయకుడి పేరు బెబ్బులి దొర. అతడికి తన అనుచరులలో నమ్మకస్థుల



ద్వారా, తనజాతివాళ్ళల్లో కొందరు పలాయనం చేయబోతున్నారని తెయవచ్చింది. అతడికి తన పూర్వులు ఎన్నోతరాలుగా పుట్టి పెరిగి గిట్టిన ఆ అరణ్యప్రాంతాన్ని వదిలిపోవటం మహాపాపంగా తోచింది. తాము అక్కడ లేకపోతే, ఊడలమర్రి నీడలో వున్న శిథిల దేవాలయంలోని అరణ్యదేవరకు, సంవత్సరానికొకసారి అయినా, నరమాంసాన్ని నైవేద్యం పెట్టేవాళ్ళెవరు?

బెబ్బులిదొర ఇలా ఆలోచించి, ఏ విధంగా అయినా సరే తన జాతివాళ్ళను ఆ ప్రాంతం వదిలిపోకుండా కట్టుదిట్టం చేయాలనుకున్నాడు. అందుకవసరం అయిన శక్తినివ్వమని ప్రార్థించేందుకు ముందుగా అతడు ఊడలమర్రి కింద వున్న అరణ్యదేవర ఆలయానికి బయలుదేరాడు.

ఆ ఆలయం అతి పురాతనమైనది. దానికి తలుపులూ, దర్వాజాలంటూ ఏమీ లేవు. వానాకాలంలో పెనుతుఫానుగాలికి తట్టుకోలేని అరణ్యమృగాలు కొన్ని అప్పుడప్పుడూ రాత్రివేళల్లో అందులో తల దాచుకోవటం జరుగుతూంటుంది.

ఆ రోజు సూర్యోదయం వేళ బెబ్బులి దొర శిథిల దేవాలయంలోకి పోతూనే ఒక అద్భుతం చూశాడు. ఒక పెద్ద కొండచిలువ, అరణ్యదేవర విగ్రహం ముందు, ఒక తోడేలును తన శరీరంతో చుట్టబెట్టివున్నది. కాని, దాని తల తోడేలు నోటికి చిక్కి వున్నది. ఆ రెండూ ఒకదాన్నొకటి చంపేందుకో, లేక ప్రాణాలతో బయటపడేందుకో తీవ్రంగా పెనుగులాడుతున్నవి.

ఈ దృశ్యం చూసి బెబ్బులిదొర భయకంపితుడై, వెనుదిరిగి పారిపోబోయి, అంతలోనే ధైర్యం తెచ్చుకుని, దూరంగా అరణ్యదేవర రాతివిగ్రహం ముందు ప్రాణాచారం పడిలేచి, "ఆహా, అరణ్యదేవరా, నీ మహత్తులు మహా చిత్రమైనవి గదా! వారం రోజులుగా నీ భక్తులమైన మా జాతివాళ్ళం ఆకలితో నకనకలాడుతున్నాం. వాళ్ళ నాయకుడైన ఈ బొబ్బులి దొరకు, ఈ అద్భుతం కళ్ళగట్టేట్టు చూపించి, ఏమని ఆజ్ఞాపిస్తున్నావు?" అన్నాడు.

ఆ వెంటనే కూలిపోయిన గోడ రాళ్ళల్లోంచి ఒక అడవిపిల్లి తల బయిటికి పెట్టి, చెవులు గింగుర్లెత్తేట్టు, "మ్యావ్! మ్యావ్!" అన్నది.

"ఇది మరొక మహత్తు! వీటి గూడార్థాలు ముసలి గణాచారి చెప్పాల్సిందే!" అంటూ బెబ్బులిదొర పెద్దగా ఒక కేక పెట్టి, తన జాతి వాళ్ళ దగ్గిరకు పరుగు, పరుగున వచ్చాడు.

ఆ సమయంలో నరభక్షకులు ఆడా, మగా, పెద్దా, చిన్నా అందరూ అరణ్యంలోని ఒక చిన్న మైదాన ప్రదేశంలో కూర్చుని, ఆకలి పోగొట్టుకునేందుకు ఏ చెట్ల కాయలో, దుంపలో,

వేళ్ళో తినటం ఎలా వుంటుందని, కడబట్టిన ప్రాణాలతో చర్చించుకుంటూ, మధ్య మధ్య కీచులాడుకుంటూ, జుట్లు జుట్లు పట్టుకో బోతున్నారు.


బెబ్బులిదొర శిథిల దేవాలయం నుంచి వాళ్ళ మధ్యకు రొప్పుతూ రోస్తూ వచ్చి, "అరణ్య దేవర మనను కనికరించాడు! గణాచారి ఎక్కడ?" అంటూ అరిచాడు.

నరభక్షకులంతా ఒక్కసారిగా తమ నాయకుడికేసి చూశారు. అతడి మాటల్లో వాళ్ళకు లేళ్ళ గుంపులూ, అడవిపందుల మందలూ కనిపించినై. వాళ్ళల్లో కొందరు కుర్రవాళ్ళు ఎగిరి గంతేసి, "బెబ్బులిదొరా, అరణ్యదేవర గుళ్ళో లేళ్ళూ, దుప్పులూ ఏమైనా చేరినయ్యా? ఈటెలూ, కత్తులూ అందుకోమంటావా?" అని అడిగారు.

బెబ్బులిదొర చుట్టూ ఓమారు కలయ చూసి, గణాచారి కనబడకపోయేసరికి గట్టిగా విసుక్కుని, "ఒరే, చచ్చువెధవల్లారా, నేనడిగిందేమిటి? మీరనేదేమిటి? ముసలి గణాచారి ఏమయ్యాడు? అరణ్యదేవర గుళ్ళో కంటబడినదాంట్లో, ఏదో గూఢార్థం వున్నది. విప్పి చెప్పగలవాడు గణాచారొక్కడే, పిలవండి!" అన్నాడు.

గణాచారి దూరంగా వున్న ఒక చెట్టు నీడలో కూర్చుని, ఆకలితో ప్రాణం శోషకు రాగా కునికిపాట్లు పడుతున్నాడు. అతడు చెట్టు కింద వున్న సంగతి కుర్రవాళ్ళు చెప్ప గానే, బెబ్బులిదొర గణాచారి దగ్గరకు పోయి, తాను గుళ్ళో చూసినదేమిటో చెప్పి, "గణా చారీ, దానిలో దాగివున్న అర్థమేమిటి?" అని అడిగాడు.

గణాచారి ఆ మాటలు సరిగా వినిపించు



కోక, ఇంకా కునికిపాట్లు పడుతూనే, "మన జాతి గణాచారిగా, నా జుట్టు నెరిసిపోయింది. అరణ్యదేవర ఏదీ సూటిగా చెప్పడు; అన్నీ గూఢార్థాలే! నాకు తోస్తున్నదేమంటే, మన జాతి వాళ్ళుకూడా, తతిమ్మా అరణ్యజాతుల్లాగే దొరికి నప్పుడు మాంసం, అది దొరకనప్పుడు వెదురుబియ్యం,కాయా కసురూ తిని బతకటం నేర్చుకోవటం మంచిదని," అన్నాడు.

ముసలి గణాచారి మాట ముగించే లోపలే బెబ్బులిదొర పక్కన వున్న ఒకణ్ణుంచి కర్ర లాక్కుని, "ఒరే, దుర్మార్గుడా! నిద్రమత్తులో ఏదో వాగుతున్నావు. మనజాతి మాంసం తప్ప మరేమీ ముట్టగూడదని కట్టడి వున్న సంగతి మరిచావా?" అంటూ గణాచారి వీపుమీద గట్టిగా ఒక చరుపు చరిచాడు.

ఆ దెబ్బకు గణాచారి లేచి నిలబడి, జుట్టు విదిలించుకుని, "అరణ్యదేవరో!" అంటూ ఒక కేకపెట్టి, "ఓరి బెబ్బులీ, ఇప్పుడు చెప్పు! సంగతేమిటి? నీ దెబ్బతో ఆకలిపోయి, ఒంటికి శిమ



త్తుతున్నది,'' అని, ఎగిరి అందుబాటులో ఉన్న చెట్టుకొమ్మ పట్టుకుని, కోతిలా ఊగసాగాడు.

బెబ్బులిదొర చెప్పిన మీదట ఇద్దరు ముగ్గురు నరభక్షక కుర్రాళ్ళు చేరి గణాచారి కాళ్ళు పట్టుకు గుంజి, అతడు కిందపడే సమయానికి నడుం పట్టుకుని నిలబెట్టారు. బెబ్బులిదొర మరొకసారి తాను గుళ్ళో చూసిన దంతా ముసలి గణాచారికి చెప్పాడు.

ఈసారి గణాచారి అంతా శ్రద్ధగా విని, తల పైకెత్తి కొంచెంసేపు ఆకాశంకేసి చూసి, చప్పున వంగి, ఇంత మట్టి తీసుకుని, ఏవో మంత్రాలు చదివి, అక్కడ వున్న వాళ్ళందరి తలల మీదా పడేలా వెదజల్లి, "ఇక్కడ, చెట్టూ చేమా లేని ఖాళీచోట, నిప్పుచేసి, దాని మీద బాన నిండుగా నీళ్ళు కాచండి. ఈ లోపల కొందరు పోయి అరణ్యదేవర గుళ్ళో ఉన్న కొండచిలువనూ, తోడేలునూ, అడవి పిల్లినీ ఇక్కడికి తెండి,'' అన్నాడు.

"ఆ అడవిపిల్లి ఇంకా విరిగిపోయిన గుడి రాళ్ళ సందున ఉంటుందనుకోను. కొండ చిలువా, తోడేలూ ఈ సరికి ఒకదాన్నొకటి చంపుకొని ఉంటవి. వాటిని తెప్పిస్తాను,'' అన్నాడు బెబ్బులిదొర.

"ఆ అడవిపిల్లి దొరక్కపోతే, అది కూర్చుని మ్యావ్ అన్న రాయినైనా తేవాలి. దాన్ని కూడా సలసల కాగే నీటి బానలో వుంచి తీరాలి,'' అన్నాడు ముసలి గణాచారి గుడ్లురుముతూ.

"ఇంతకీ అరణ్యదేవర తన గుళ్ళో, ఈ కొండచిలువా, తోడేలూ అద్భుతం ఎందుకు చూపాడు? మనకు త్వరలోనే వేటాడేందుకు జంతువులు దొరికేనా?'' అని అడిగాడు బెబ్బులిదొర భయపడుతూ.

ఆ ప్రశ్నకు గణాచారి ఎగిరి గంతేసి, పూనకం వచ్చినవాడిలా జుట్టు పీక్కుని, అటూ ఇటూ ఊగుతూ, "నేనెవర్ని? అరణ్యదేవర్ని! నేను కరుణిస్తే జంతు మాంసమేకాదు, మీకు మనిషి మాంసం కూడా దొరుకుతుంది. ఇక కదలండి!'' అంటూ అరిచాడు.

ఆ మరుక్షణం కొందరు చెట్లమధ్య ఖాళీ ప్రదేశంలో పెద్ద గుంట తవ్వి, నిప్పు చేసి దాని మీద పెద్ద నీళ్ళబాన పెట్టారు. ఉత్సాహం పట్ట లేని కుర్రవాళ్ళు కొందరు దొరికిన ఎండుకట్టె నల్లా తెచ్చి, నిప్పుల్లో వేయసాగారు. కొద్ది సేపటికల్లా తెల్లని పొగ ఆకాశం కేసి లేచింది.

అలాంటి సమయంలోనే మాయాసరో వరేశ్వరుడు ఎక్కి వస్తున్న హంసలరథం మీద, ఆకాశంలో కొన్ని రాబందులు వచ్చి పడినై. హంసలు రథాన్ని తలా ఒక వైపుకూ లాగి, దాన్ని తలకిందులు చేసినై. రథం కొయ్యల్లో ఒకదాన్ని పట్టుకుని అంగరక్షకుడుమాత్రం

కిందపడకుండా వుండిపోయాడు. రథం తోటే వాడూ, కనకాక్షరాజు కుమార్తె కాంచనమాలా, మాయాసరోవరేశ్వరుడూ అంత ఎత్తునుంచి పల్లటీలు కొడుతూ నేలకేసి రాసాగారు.

ఆ సమయంలో పైన వీస్తున్న గాలి తాకిడికి ముగ్గురూ ఒకరి నుంచి ఒకరు దూరమైపోయారు. శివమెత్తి జుట్టు విరబోసు కుని గంతులు వేస్తున్న ముసలి గణాచారికి, ఆకాశం నుంచి భూమికేసి వస్తున్న మాయా సరోవరేశ్వరుడు కంటబడగానే, "ఆహా, ఆక లికి అలమటించిపోతున్న మన జాతివాళ్ళను అరణ్యదేవర కనికరించాడు. అదుగో, చూడండి! మనకు ఆహారంగా మనిషినే పంపుతున్నాడు! బానలో నీళ్ళు తొందరగా వెచ్చపడేట్టు చూడండి. మనిషీ, కొండచిలువా, తోడేలూ, అడవిపిల్లీ– ఇన్ని జీవాలు కలిసిన మాంసాన్ని ముందుగా అరణ్యదేవరకు నైవేద్యం పెట్టాలి. ఆ తరవాత మనకు కావలసినంత వేటమాంసం దొరుకు తుంది!" అన్నాడు.

నరభక్షక జాతివాళ్ళందరూ తలలెత్తి ఆకాశం కేసి చూస్తూ, ఉత్సాహంగా చప్పట్లు చరచ సాగారు. హంసలరథం మీద నుంచి జారిపడ టం దురదృష్టమే అయినా, మాయాసరోవరే శ్వరుడు అంత ఎత్తునుంచి భూమి మీద పడి చావకుండా, అదృష్టవశాత్తూ సూటిగా వచ్చి నరభక్షకులు నీళ్ళు కాస్తున్న పెద్ద బానలో పడ్డాడు. అతడు నీటిలో ఒక మునక వేసి, చిన్నగా అరుస్తూ లేచి, బాన అంచులు పట్టు కుని చుట్టూ కలయచూస్తూనే, నరభక్షకులు కంటబడగానే అదిరిపడ్డాడు.

ముసలి గణాచారి నవ్వుతూ అతడి దగ్గి రకు వచ్చి, "అరణ్యదేవర ఏ బక్కచిక్కిన



జీవినో కాకుండా, కాస్త ఒంటికండా మాంసం వున్నవాణ్ణే బహూకరించాడు. ఆ బహుమా నాన్నికూడా మాకు శ్రమలేకుండా, మాంసాన్ని ఉడకబెట్టే బానలోకే సరాసరి చేర్చాడు," అన్నాడు.

గణాచారి ఇలా అన్న తరువాతగాని, మాయా సరోవరేశ్వరుడికి తాను అరణ్యజాతుల చేత చిక్కటమే కాకుండా, ఆ చిక్కటంలో నర మాంసం తినేవాళ్ళ చేతుల్లో చిక్కినట్టు అర్థం కాలేదు. ఇప్పుడు తానేం చేసేట్టు? ఎంతవాడికి ఎంతదుర్గతి? అనుకుంటూ అతడు విచారిం చేంతలో, బానలోని నీళ్ళు క్రమంగా వేడెక్కు తూండటంతో, శరీరం చుర్రుమన్నది.

మాయాసరోవరేశ్వరుడు బెంబేలు పడి పోతూ, బానలోనుంచి బయటికి రాబోయాడు. ముసలి గణాచారి కాలుతున్న ఒక కట్టె తీసు కుని, అతడికేసి గురిచేసి, "ఒరే, అరణ్యదేవర ఆహారంగా పంపిన మనిషీ! బానలోని నీళ్ళు

పేడిగా వున్నవని బయటికి వచ్చావో, ఈ క్షణమే బానకింది నిప్పుల్లోవేసి కాలుస్తాను, జాగ్రత్త!" అన్నాడు.

ఆ మాటలతో మాయాసరోవరేశ్వరుడికి తనకు చావు తప్పదని తోచింది. అయినా ఆ చావటం వేడినీళ్ళల్లో కాలి కాలి చావటం బాధా కరం గదా? ఎలా అయినా సరే ముందు బానలో నుంచి బయటపడాలి! ఇలా అను కుంటూనే చప్పున అతడికొక ఉపాయం తోచింది. అతడు గణాచారితో రహస్యం చెబు తున్నవాడిలా చిన్న గొంతుతో, "నువ్వు, అరణ్య దేవర గణాచారివి గదా? అయితే నీతోనే ఈ రహస్యం చెప్పాలి. మీ దేవర నాతోపాటు ఆకా శంలోంచి మరి ముగ్గుర్ని కూడా మీకు ఆహా రంగా పంపాడు," అన్నాడు.

గణాచారి ఆశ్చర్యపోతూ, "మరి వాళ్ళె క్కడ?" అన్నాడు.


"వాళ్ళు దారితప్పి, అరణ్యంలో మరెక్కడో దిగినట్టుంది. నన్ను వెంటబెట్టుకు పోయా వంటే, వాళ్ళను వెతికి పట్టిస్తాను," అన్నాడు మాయాసరోవరేశ్వరుడు.

ఆ మాటలు నమ్మదగినవిగా తోచింది, గణాచారికి. అతడు వెంటనే సరోవరేశ్వరుణ్ణి కాగుతున్న బాననీటిలోంచి బయటికిలాగించి, అరణ్యదేవర గుడికి పోయిన బెబ్బులిదొరకు జరిగిన సంగతి చెప్పమని ఒకణ్ణి పంపి, నలు గుర్ని వెంట తీసుకుని మాయాసరోవరేశ్వరు డితో అరణ్యంలోకి బయలుదేరాడు.

వాళ్ళు అరణ్యంలో సూర్యుడు పడమటి దిక్కుకు వాలేవరకు, ఎన్నో ప్రదేశాల్లో వెతి కారు. హఠాత్తుగా మాయాసరోవరేశ్వరుడికి ఒక చెట్టుకింద రథం తోలేవాడి చర్నాకోల కనిపించింది.

"నా రథచోదకుడు, ఈ చెట్టుకొమ్మల్లో పడి వుంటాడు!" అనుకుంటూ మాయాసరోవరే శ్వరుడు తల ఎత్తి చూశాడు. అతడికి చెట్టు కొమ్మల్లో ఎవరూ కనిపించలేదుగాని, పైన ఎగురుతూ హంసలరథం కంటబడింది.

ఆ సమయంలో పైకి లేస్తున్న పొగను గుర్తుగా పెట్టుకుని సిద్ధసాధకుడూ, మకర కేతూ కూడా నరభక్షకులున్న ప్రాంతానికి వస్తున్నారు. సిద్ధసాధకుడు తన వాహనమైన నరవానరాన్ని అదిలిస్తూ, "జై, మహాకాళా!" అంటూ అరణ్యం ప్రతిధ్వనించేలా పెట్టినకేక విని, మాయాసరోవరేశ్వరుడూ, వెంటవున్న వాళ్ళూ వణికిపోసాగారు. -(ఇంకావుంది)





బేతాళ కథలు

రాజగురువు సలహా!

పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానంకేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, భీతిగొలిపే ఈ శ్మశానంలో, ఇంత అర్ధరాత్రివేళ నువ్వు పడుతున్న శ్రమ అంతా ఎలాంటి కార్యం సాధించేందుకో తెలియడం లేదు. అయితే, ఇదంతా స్వబుద్ధితో ఆలోచించి చేస్తున్నదా లేక పరుల సలహాల కారణంగానా, అన్న సంశయంకలుగుతున్నది. రాజులు, కొన్ని కొన్ని సందర్భాలలో తమ మంత్రుల సలహాలకన్నా రాజగురువుల సలహాలకు ఎక్కువ విలువ ఇవ్వడం



జరుగుతుంది. అలాంటి గురువుల్లో కొందరు, రాజు అర్థించాడుగనక, సమయానికి తోచిన సలహా ఏదో ఒకటి ఇస్తూంటారు. విక్రమసేనుడనే రాజుకు, పరస్పర విరుద్ధమూ, ఎక్కడా పొంతనలేని హాస్యాస్పదమైన సలహా నిచ్చిన, ఆయన గురువు గురించి చెబుతాను, శ్రమతెలియకుండా, విను,'' అంటూ ఇలా చెప్పసాగాడు:

మహారాజు విక్రమసేనుడు, తమను కన్న బిడ్డలా చూసుకుంటాడని, ఆ దేశ ప్రజలను కుంటారు. కానీ ఆయన కన్నబిడ్డ అవక్రసేనుడు మాత్రం తండ్రి తనను దత్తుబిడ్డలా చూస్తున్నాడని అనుకుంటున్నాడు. అయితే, అందుక్కారణముంది. యువరాజు అవక్రసేనుడు సకల విద్యాపారంగతుడైనప్పటికీ, మహారాజు అతడిలో రోజూ ఏదో తప్పు చూపించి మందలిస్తూనే వుంటాడు.

''మనిషన్నాక తప్పుచేయకుండా వుండడు. మీరు నాలో తప్పుల్ని తప్ప మంచిని చూడ్డం లేదు. ఇది మీకు భావ్యం కాదు,'' అని అవక్రసేనుడు, తండ్రికి మనవి చేసుకున్నాడు.

''నీవు యువరాజువి. నీలో ఏమాత్రం గొప్పతనమున్నా పొగడ్డానికి చాలామంది అనుచరులు సిద్ధంగా వుంటారు. తండ్రిని కాబట్టి నేను నీకు నీ తప్పులు చెప్పగల సాహసం చేస్తున్నాను. నీలో మంచిని నేను చూశానా లేదా అని ఆలోచించకు. నే చెప్పిన తప్పు నీలో నిజంగా వున్నదా లేదా అని ఆలోచించి, దాన్ని సవరించుకో,'' అని విక్రమసేనుడు, కొడుక్కు నచ్చ చెప్ప చూశాడు.

అలాగే రోజులు గడుస్తున్నాయి. ఒక రోజున విక్రమసేనుడికి ఏదో జబ్బు చేసింది. రాజవైద్యులు వచ్చి చూసి రెండు మాసాల పాటు విశ్రాంతి అవసరమన్నారు. అప్పుడాయన కొడుకును పిలిచి, తాత్కాలికంగా రాజ్యపాలన చూడ్డవలసిందిగా కోరాడు.

''నేనింకా రోజూ చాలా తప్పులు చేస్తూనే వున్నాను. ఏ తప్పులూ చేయనివాడిని వెతికి పట్టుకుని రాజ్యపాలన అప్పగించండి,'' అన్నాడు అవక్రసేనుడు కటువుగా.

''నాయనా! మనదేశంలో రాజ్యపాలనకు నిన్ను మించిన సమర్థుడు లేడు. అందుకే నీకు రాజ్యపాలన అప్పగించాలనుకుంటున్నాను. మున్ముందెలాగూ ఆ బాధ్యత నీవే తీసుకోవాల్సి వుంది కదా! ఇది నీకు శిక్షణగా పనికివస్తుంది,'' అంటూ విక్రమసేనుడు, కొడుకులో వున్న గొప్ప రాజలక్షణాలన్నీ చెప్పి పొగిడాడు.

తండ్రి తనను పొగుడుతూంటే అవక్రసేనుడికి చాలా సంతోషం కలిగింది. అతడు

వెంటనే, "నేను తప్పక పాలనా బాధ్యత స్వీకరిస్తాను. ఈ రెండు మాసాలలో నా సమర్థతను నిరూపించుకుంటాను. కానీ ఒక నియమం! ఈ రెండు మాసాలలోనూ, ఒక్క తప్పు జరిగినా సరే, నేనిక ఈ దేశానికి రాజుగా వుండను," అని తండ్రికి చెప్పి వెళ్ళిపోయాడు.

మహారాజుకు ఏం చేయాలో పాలుపోక రాజగురువుకు కబురుపెట్టాడు. ఆయన వచ్చి విషయం తెలుసుకుని, "అవక్రసేనుడి మాటలు, ప్రవర్తన నాకు ముచ్చటగా వున్నాయి. తప్పు చేయకుండా రాజ్యపాలన చేయాలనుకుంటున్నాడు. నువ్వు యువరాజు తప్పులెన్నడం మానేసెయ్యి," అన్నాడు.

"గురువర్యా! తెలిసి తెలిసీ యువరాజు తప్పటడుగు వేస్తే, ఎలా సహించేది?" అని వాపోయాడు విక్రమసేనుడు.

రాజగురువు నవ్వి, "ఎన్ని సూత్రాలు తెలిసినా ఈత రావాలంటే, నది ఒడ్డున కాక లోతు నీటిలో అభ్యసించాలి. నీవు సంకోచించకుండా అతడు పెట్టిన నియమానికి ఒప్పుకో. నీవు మనసును మాత్రం ప్రశాంతంగా వుంచుకోవాలి. రోజూ కొంతసేపు యోగనిష్ఠలో వుండి, దైవధ్యానం చేయి. నీలో సహనం పెరుగుతుంది," అని మహారాజుకు నచ్చచెప్పాడు.

ఆ ప్రకారం విక్రమసేనుడు, అవక్రసేనుడి నియమానికి ఒప్పుకుని, రాజ్యపాలనా భారం అప్పగించాడు. అప్పటినుంచీ ప్రతి రోజూ యువరాజు, మహారాజును కలుసుకుని, ఆ రోజుకు తానేం చేసినదీ, అందుకు ఫలితంగా ఏం జరిగినదీ చెప్పేవాడు. మహారాజు అతడి దక్షతనూ, కార్యదీక్షనూ మెచ్చుకునేవాడు. అలా రెండు మాసాలు గడిచేసరికి, అవక్రసేనుడు



సమర్థుడైన రాజుగా పేరు తెచ్చు కున్నాడు. విక్రమసేనుడిలో పూర్తి విశ్రాంతి తీసుకోవాలన్న కోరిక పుట్టి బలపడింది. ఆయన రాజగురువును సంప్రదించి, అవక్రసేనుడికి రాజ్యపట్టాభిషేకం జరిపించాడు.

రెండు సంవత్సరాలు గడిచాయి. రాజ్యపాలన సమర్థవంతంగా నడుస్తున్నది. అవక్రసేనుడిని మెచ్చుకునేవారే తప్ప, అతడికి తప్పులు చెప్పేవారు లేరు. అయితే, తన పాలనా పద్ధతుల్లో చిన్న చిన్న తప్పులు దొర్లుతున్నాయనీ, వాటిని తను గ్రహించలేకపోతున్నాననీ, అవక్రసేనుడిలో అనుమానం మొలకెత్తింది. నివృత్తికోసం అనుచరులనడిగాడు, మంత్రులనడిగాడు, తండ్రినడిగాడు. ఒక్కరూ అతడి పద్ధతుల్లోకానీ, ఆలోచనల్లోకానీ లోపాలున్నాయనలేదు.

అతడొకనాడు తండ్రితో, "నాకు అహంకారంకంటే ప్రజాక్షేమం ముఖ్యం. గతంలో



ఎదుటివారికి తెలుస్తాయి. నీ తండ్రి నా తప్పు లనుకూడా చెబుతూండడంవల్ల, నేను ఎంతో ప్రయోజనం పొందాను. కానీ కొంతకాలంగా నీ తండ్రికి నాలోకూడా తప్పులు కనిపించడం లేదు. ఈ విషయమై నీవు రాజగురువును సంప్రదించడం మంచిది,'' అన్నది.

అవక్రసేనుడు, రాజగురువును కలుసు కుని తన సమస్య చెప్పుకున్నాడు. ఆయన కాసేపాలోచించి, ''ఎవరైతే తమ తప్పులు తెలు సుకోవాలని కుతూహలపడతారో, వారు ఇంకా ఇంకా వృద్ధిలోకి వస్తారు. నీ బుద్ధిప్పుడు బాగా వికసించింది.అయితే, పూర్వం నీవు నీ తండ్రి నీ తప్పులెన్నినా సహించలేదు. అందువల్ల నీ అనుచరులు, మంత్రులు నీ తప్పులు పైకి చెప్పడానికి సంకోచిస్తున్నారు. ఇందుకు ఒక్కటే ఉపాయం. నీ తండ్రిచేత నీ తప్పులు చెప్పిం చాలి. ఆయన నీ తప్పులు చెప్పాలంటే, నువ్వా యనకు బాగా కోపం తెప్పించాలి,'' అన్నాడు.

అవక్రసేనుడు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, తండ్రికి కోపం తెప్పించే పనులే మిటని తల్లినడిగాడు. ఆమె కాసేపాలోచించి, ''ఆయన చెప్పిన ప్రతిమాటనూ ఖండించాలి. దేశంలో ఏ అనర్థం వాటిల్లినా, అందుకాయన పూర్వీకులను తప్పు పట్టాలి. అలాంటప్పుడా యనకు చాలా కోపం వస్తూంటుంది,'' అని సలహా ఇచ్చింది.

అవక్రసేనుడు వెంటనే తల్లి సలహాను పాటించాడు. రాజగురువు చెప్పాడుకదా అని, మహారాణి కూడా భర్తకు కోపం తెప్పించడానికి తనవంతు ప్రయత్నం చేయసాగింది.

కొడుకు, భార్య తనకు చిరాకు తెప్పిస్తూంటే, విక్రమసేనుడు ఇబ్బందిలో పడ్డాడు. ఆయన

నా బుద్ధి పూర్తిగా వికసించక, మీకోనియమం పెట్టాను. ఆ నియమం సంగతి మరిచిపొండి. నాకు నా తప్పులు తెలుసుకోవా లనుంది. అది తెలుసుకుంటేనేనేను గొప్ప రాజును కాగలను. మీరు ఇదివరకులాగే, నా తప్పులు నాకు చెబుతూండండి,'' అని వేడుకున్నాడు.

అందుకు విక్రమసేనుడు , ''నాయనా! నీలో తప్పులున్నప్పుడు నిర్మొహమాటంగా చెప్పాను. ఇప్పుడు నీవు నీ సమర్థతను నిరూ పించుకున్నావు. నీలో ఒప్పులే తప్ప, తప్పులు లేవు. నేను ఏ నియమానికీ లోబడి ఈ మాట అనడం లేదు. నన్ను నమ్ము,'' అన్నాడు.

అవక్రసేనుడీమాటలకు తృప్తిపడక, తల్లి వద్దకు వెళ్ళి తండ్రి తన తప్పుల గురించి చెప్పే ఉపాయం చెప్పమన్నాడు. అందుకామె, ''నాయనా! మనిషన్నాక తప్పులుండి తీరు తాయి. చేసినవారికి తప్పులు తెలియవు;

తన కోపాన్ని అదుపుచేసుకునేందుకు యోగ నిష్ఠ కూడా సహకరించడం లేదు. అందుకా యన కలవరపడి రాజగురువును కలుసు కుని, "గురువర్యా! రాజాంతఃపురంలో ఉంటూ నేను, నా కోపాన్ని అదుపుచేసుకోలేకుండా వున్నాను. నా కుమారుడిప్పుడు చక్కగా రాజ్య పాలన చేస్తున్నాడు. కాబట్టి నేనిక వానప్రస్థా శ్రమం స్వీకరించి, ఏ అరణ్యాలకైనా వెళ్ళి తపస్సు చేసుకుందామనుకుంటున్నాను," అంటూ తన ఉద్దేశం చెప్పాడు.

రాజు కోరికకు రాజగురువు మందహాసం చేసి, "రాజా! అప్పుడే వానప్రస్థాశ్రమం స్వీక రించడం నీకు తగదు. నీవు నీ కోపాన్ని అదుపు చేయాల్సిన అవసరమూ లేదు! ఇక నీవు నీ యోగనిష్ఠమాను. రాజాంతఃపురంలో ఎప్పటి లాగే సుఖంగా జీవించు," అన్నాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, విక్రమ సేనుడికి, రాజగురువు ఇచ్చిన సలహా విచి త్రంగా లేదా? గతంలో ఆయనకు కోపాన్ని అదుపుచేసుకోమనీ, అందుకు యోగనిష్ఠ ఉపయోగపడగలదనీ సలహా ఇచ్చాడు. ఇప్పుడు కోపాన్ని అదుపుచేయవలసిన అవ సరమే లేదంటున్నాడు! ఇది ఏమాత్రం పొంతన లేని హాస్యాస్పదమైన సలహాగా కనిపించడం లేదా? తనకోపమే తనశత్రువంటారు. అటు వంటప్పుడు, ఎంతో విజ్ఞత చూపవలసిన రాజ గురువు ఇవ్వవలసిన సలహాయేనా ఇది? ఈ సందేహాలకు సమాధానం తెలిసికూడా చెప్పక పోయావో, నీ తల పగిలిపోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "అహంకారంతో కూడిన అకారణ కోపం మనిషికి అన్నివిధాలా హాని కలిగిస్తుంది. కానీ న్యాయమైన కోపం తప్పుకాదు. ఒక్కొక్కసారి సహనం, చెడును కూడా మంచి అనుకునేలా చేస్తుంది. అవక్ర సేనుడిప్పుడు ప్రజారంజకంగా పాలనచేస్తూ, తన తప్పులేమైనా వుంటే తెలుసుకోవాలని మనస్ఫూర్తిగా అనుకుంటున్నాడు. అలాం టప్పుడు రాజు, అతడి ప్రవర్తనలో తప్పులేమైనా వుంటే చెప్పడం ఎంతో ప్రయోజనకరం. ఆ కారణం వల్లనే రాజగురువు, విక్రమసేనుడికి సహనాన్ని పెంచే యోగనిష్ఠను పాటించవలసిన అవసరం లేదని సలహా ఇచ్చాడు," అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగ గానే, బేతాళుడు శవంతోసహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం: "వసుంధర" రచన]



మన పూర్వగాథలు - 12

బాలరాజు పరిష్కారాలు!


ధర్మపరిపాలకుడుగా పేరుగాంచిన వారణాశి రాజు, తన ఏకైక కుమారుడు ఏడేళ్ళవాడుగా ఉన్నప్పుడే హఠాత్తుగా కాలధర్మం చెందాడు. అంతవరకు రాజుకు సేవకుడుగా ఉన్న చందూ, రాజు అనంతరం రాజ భవనంలో తనకు ఆదరణ ఉండదని భయపడ్డాడు. చిన్న ఇల్లూ, కొద్దిగా సొంత పొలమూ ఉన్న తన స్వగ్రామానికి చేరాడు. అక్కడ కష్టపడి పని చేసు కుంటూ ప్రశాంతంగా కాలం గడపసాగాడు. మాట తప్పనివాడూ, ఉపకార గుణం కలిగిన మంచివాడూ కావడంవల్ల, గ్రామప్రజలు అతనిపట్ల ప్రేమాదరాలు కనబరచ సాగారు.

ఒకసారి అతని ఇంట్లో ఉన్న రెండు ఎడ్లకూ జబ్బు చేసింది. అప్పుడతడు పొరుగింటి జగపతి దగ్గరికి వెళ్ళి, ముందుగా ఒక మానెడు వడ్లు ఇచ్చి, ఒకరోజు పొలం దున్నడానికి అతడి జత ఎడ్లను అరువుగా తెచ్చాడు. ఆ సాయంకాలానికి ఎడ్లను తిరిగి ఇచ్చేస్తానని మాట ఇచ్చాడు.

అదేవిధంగా సూర్యాస్తమయం అయ్యేలోగా పొలం పనులు పూర్తిచేసుకుని చందూ, ఎడ్లను జగపతి ఇంటికి తోలుకు వెళ్ళాడు. ఆ సమయంలో జగపతి ఇంటి వసారాలో నిద్రపోతున్నాడు. అతనికి నిద్రాభంగం కలిగించడం ఎందుకులే అనుకుని చందూ తనే ఎడ్లను కొట్టంలో కట్టేసి వచ్చేశాడు. అప్పటికే జగపతి నిద్ర మేల్కొని, చందూ ఎడ్లను కొట్టంలో కట్టడం గమనించాడు. కాని, మాట్లాడ కుండా అలాగే పడుకున్నాడు.

అయితే, ఆ రాత్రే దొంగలు జగపతి ఎడ్లను పట్టుకుపోయారు. ఆ సంగతి మొదట గ్రామాధి కారికి ఫిర్యాదు చేయాలని జగపతి అనుకున్నాడు. అయితే, కొంతసేపటికి మనసు మార్చుకున్నాడు. చందూ ఎడ్లను కొట్టంలో కడుతూ ఉండడం తాను చూసిన సంగతి అతను గమనించలేదు కనక, అతన్నుంచి నష్టపరిహారం వసూలు చేయడం సులభం అనుకున్నాడు. తను గ్రామాధికారికీ,





రాజుకూ ఫిర్యాదు చేసి, ఆ తరవాత రాజభటులు ఎడ్లను వెతికి తెచ్చేంతవరకు వేచి ఉండడం కన్నా చందూ నుంచి నష్టపరిహారం వసూలు చేయడం సులభం అని ఆలోచించాడు.

మరునాడు తెల్లవారక ముందే మళ్ళీ ఎడ్ల కోసం చందూ జగపతి ఇంటికి వచ్చాడు. "నిన్న తోలుకు వెళ్ళిన ఎడ్లు ఏమయ్యాయి? ఎవరికైనా అమ్మేశావా, ఏం? ఏమీ ఎరగనట్టు మళ్ళీ కావాలని వచ్చి నిలబడ్డావ్?" అన్నాడు జగపతి కోపంగా.

"నిన్న సాయంకాలం ఎడ్లను తోలుకుని వచ్చినప్పుడు నువ్వు, వసారాలో నిద్రపోతున్నావు. లేపడం ఎందుకులే అని నేనే కొట్టంలో కట్టి వచ్చాను," అన్నాడు చందూ.

"అబద్ధాలాడకు. నువ్వు నా వద్దనుంచి ఎడ్లను తీసుకువెళ్ళావు. వాటిని భద్రంగా తీసుకువచ్చి నాకు అప్పగించవలసిన బాధ్యత నీది. నా ఎడ్లను నాకు అప్పగించు. లేదా వాటికి తగ్గనష్టపరిహారం చెల్లించు," అన్నాడు జగపతి ఆవేశంగా.

విషయం గ్రామపెద్ద వరకు వెళ్ళింది. చందూ చెబుతున్నది అబద్ధం అని ఎవరూ నమ్మలేదు. అయినా అతడు ఎడ్లను కొట్టంలో కడుతూండగా చూసిన సాక్షులు ఎవరూ లేకపోవడంతో, దానిని నిరూపించలేకపోయాడు. అందువల్ల వ్యవహారం ఓ పట్టాన పరిష్కారం కాలేదు. ఆఖరికి గ్రామపెద్ద, "మన కొత్త రాజుగారు పిన్నవయస్కులేగాని, న్యాయనిర్ణయం చేయడంలో, వివేకంలో అసమాన ప్రతిభగలవారు. మీరు ఆయన దగ్గరకే వెళ్ళండి. సరైన తీర్పు చెప్పగలరు," అన్నాడు.

మరునాడే చందూ, జగపతులు రాజధానికి బయలుదేరారు. కొంతదూరం వెళ్ళాక వాళ్ళకు విద్యాలయానికి వెళుతూన్న కొందరు విద్యార్థులు ఎదురుపడ్డారు. ఆ ఇద్దరూ రాజదర్శనానికి వెళుతున్నారని తెలియగానే, ఒక విద్యార్థి, "మన రాజుగారి తెలివితేటలను గురించి మేము చాలా విన్నాం. ఎలాంటి సమస్యనైనా ఆయన ఇట్టే పరిష్కరించగలరట. ఇప్పుడు మాకు ఒక సమస్య ఉంది. ఆయనతో చెప్పి పరిష్కారమార్గం తెలుసుకుని రాగలరా?" అని అడిగాడు.

అందుకు గజపతి, "వేలెడంతలేరు. మీ సమస్యలకు మేము పరిష్కారం తెలుసుకుని రావాలా? వెళ్ళండి," అన్నాడు కసురుకుంటూ.

అయితే, చందూ మాత్రం, "మీ సమస్య ఏమిటో చెప్పండి. ఎటూ వెళ్తున్నాం గనక, రాజుగారి నుంచి దానికి పరిష్కారం కనుగొని వస్తాం," అన్నాడు.

"ఇంతకు పూర్వం మేము తెల్లవారుజామునే లేచి, చక్కగా చదువుకునేవాళ్ళం. కాని గత ఆరు మాసాలుగా అలా లేవలేక పోతున్నాం. ఆలస్యమవుతోంది. చదువుమీద ఏకాగ్రత కుదరడం లేదు. ఎందుకిలా జరుగుతున్నదో కారణం తెలియడం లేదు," అన్నారు విద్యార్థులు.

ఆ తరవాత చందూ, జగపతులు కొన్నాళ్ళకు రాజధానీ నగరం చేరుకున్నారు. కొలువుదీరి వున్న రాజును దర్శించారు. చందూను తన తండ్రిగారి సేవకుడిగా గుర్తించి రాజు చాలా సంతోషించాడు. చందూ, జగపతిని తన ఫిర్యాదును చెప్పుకోమన్నాడు.

అయితే, జగపతి తటపటాయించాడు. ఎందుకంటే తాను చెప్పేది పచ్చి అబద్ధమని అతనికి తెలుసు. దానిని పిన్న వయస్కుడైన రాజు ముందు చెప్పడానికి జంకాడు. అయినా, ఏదో ఒకవిధంగా తన ఎడ్లు కనిపించకుండా పోయినసంగతిని రాజుకు చెప్పాడు.

"చందూకు పూర్వం కూడా నువ్వు ఇతరులకు ఎడ్లను అరువిచ్చేవాడివి అనుకుంటాను, అవునా?" అని అడిగాడు రాజు.

"అవును, ప్రభూ!" అన్నాడు జగపతి.

"అలాంటప్పుడు సూర్యాస్తమయం తరవాత కూడా ఎడ్లు రాలేదంటే, నువ్వే స్వయంగా వెళ్ళి వాటిని తోలుకుని వచ్చేవాడివి కదా?"అని అడిగాడు రాజు.

"అవును ప్రభూ,"అన్నాడు జగపతి వినయంగా.

"పొద్దుగుంకిన తరవాత కూడా, చందూకు అరువిచ్చిన ఎడ్లు తిరిగి రానప్పుడు నువ్వెందుకు వెళ్ళి అతన్ని ఎడ్ల గురించి అడగలేదు?" అని ప్రశ్నించాడు రాజు.

జగపతి ఏం చెప్పడానికీ తోచక దిక్కులు చూడసాగాడు.

"నువ్వు గ్రామాధికారి ఎదుట అబద్ధం చెప్పావని భావిస్తున్నాను. ఇక్కడ అదే అబద్ధం చెప్పి ఒక అమాయకుణ్ణి బాధపెట్టాలని చూస్తున్నావు. నీ ఎడ్లను తిరిగి తెచ్చి, చందూ నీ కొట్టంలో కట్టేదం కళ్ళారా చూసీ చూడ లేదంటున్నావు. నీకు కళ్ళుండీ ప్రయోజనం లేదు గనక, వాటిని పెకలించడమే మేలు!" అన్నాడు రాజు.

జగపతి గడగడ వణుకుతూ రాజు పాదాలపై బడి క్షమించమని వేడుకున్నాడు.

చందూ కూడా అతన్ని క్షమించమని విన్నవించడంతో, ఇకమీదట బుద్ధిగా నడుచుకో అని హెచ్చరించి, రాజు జగపతిని క్షమించాడు.

ఆ తరవాత రాజు, "చందూ, మా తండ్రికి సేవలందించిన నీకు ఏం బహుమతి కావాలో కోరుకో, ఇస్తాను," అన్నాడు.

"ప్రభూ, మాకు మార్గమధ్యంలో కొందరు విద్యార్థులు ఎదురై వాళ్ళ సమస్యను చెప్పారు. దానికి పరిష్కారం సూచించడమే నేను తమరినుంచి ఆశించే బహుమతి," అంటూ విద్యార్థులు చెప్పిన సమస్యను వివరించాడు చందూ.

"తెల్లవారుజామున అరిచే ఒకానొక కాకి శబ్దం విని ఆ విద్యార్థులు నిద్ర లేచేవారని భావిస్తున్నాను. బహుశా ఇప్పుడా కాకి మరణించి ఉంటుంది. అందువల్ల విద్యార్థులు నిద్రలేవడానికి ఆలస్యమవుతోంది. ఆ కారణంగానే విద్యాభ్యాసంలో ఏకాగ్రత కొరవడుతోంది. వేకువజామున లేవడానికి వాళ్ళు మరేదైనా కొత్త పద్ధతిని అనుసరిస్తూ, పట్టుదలతో అభ్యసిస్తే విద్య వస్తుంది," అన్నాడు రాజు.

సత్యాసత్యాలనూ, మూలకారణాలనూ గ్రహించడంలో అసమాన ప్రతిభావిశేషాలను కనబరచిన ఆ పిన్నవయస్కుడైన రాజు మరెవరో కాదు; బుద్ధుడి పూర్వజన్మలలో ఒకడైన బోధిసత్త్వుడు! - బిందుసార్





జమీందారు వేషగాడు

కొండాపురం అనే గ్రామంలో, కొండయ్య అనే పేదవాడుండేవాడు. అతడికి ఇద్దరు కొడుకులు. పెద్దవాడు తండ్రికి కుటుంబ పోషణలో చేదోడు వాదోడుగా వుంటూ, కూలీనాలీ చేసి ఎంతో కొంత సంపాయించేవాడు. అయితే, చిన్నవాడు చిన్నారాయుడు మాత్రం ఏ పనీ చేసేవాడు కాదు.

కొండయ్య ఒక రోజు చిన్నారాయుడితో, "ఒరే, చిన్నా! నీ పేరు చివర రాయుడు వున్నంత మాత్రాన, జమీందారువు కావు. జమీందారుకైనా జమీ వ్యవహారాలు చూసుకోవాలన్న తపన వుంటుంది. మాతోపాటు కలో గంజో తాగాలంటే, నువ్వు కూడా నాలా, అన్నయ్యలా పాటుపడు. లేదంటే నీ బ్రతుకు నువ్వు చూసుకో," అన్నాడు కోపంగా.

తల్లీ, అన్నా కూడా చిన్నారాయుడికి హితబోధ చేశారు.

చిన్నారాయుడికి చాలా బాధ కలిగింది. వాడు కోపంగా ఇంట్లోంచి లేచి విసురుగా వీధిలోకి వచ్చేశాడు. పేదవాడికి మంచి పేరు పెట్టుకునే హక్కు కూడా లేదా? అని వాడు తనలో తాను తిట్టుకుంటూ, రామాలయంకేసి వెళ్ళాడు.

ఆ సమయంలో దేవాలయం అరుగుమీద ఒక సన్యాసి కూర్చుని వున్నాడు. చిన్నారాయుడి కోపం సన్యాసి మీదికి మళ్ళింది. వాడు సన్యాసితో చిరాగ్గా, "నా పేరు చివర రాయుడు వున్నదని, మా నాన్న నన్ను జమీందారంటూ వెటకారం చేశాడు. సన్యాసివేషం వేసినంత మాత్రాన నువ్వు నిజమైన సన్యాసివేనా?" అన్నాడు.

సన్యాసికి వాడేం మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు. ఆయన వాణ్ణి శాంతపరిచి అసలు సంగతేమిటో తెలుసుకునేందుకు, "నాయనా! జమీందారు బ్రతుకు జమీందారుది; సన్యాసి

డా. జొన్నలగడ్డ మార్కండేయులు

బ్రతుకు సన్యాసిది. ఏ బ్రతుక్కయినా తృప్తి ముఖ్యం. ఉన్నదానితో తృప్తి పొందగలిగితే, అయినవాళ్ళ మధ్య ప్రేమాభిమానాలతో వస్తులున్నాసరే, పేదజీవితమే హాయి అనిపి స్తుంది. నాతో రెండు రోజులు గడుపు. నన్ను కేవలం సన్యాసిగా భావించకు, నీ శ్రేయోభి లాషిననుకో!'' అన్నాడు.

ఇది చెప్పి సన్యాసి అరుగు దిగి వెళ్ళిపో తూంటే, చిన్నారాయుడు అతడివెంట నడవ సాగాడు. మరికొద్దిసేపటికి వాళ్ళు పుంగనూ రనే గ్రామం చేరుకున్నారు. ఆ సమయంలో పుంగనూరు గ్రామదేవత పుంగమ్మకు జాతర జరుగుతున్నది. వివిధరకాల దేవతామూర్తుల వేషాలు ధరించి కొందరు ముందు నడుస్తు న్నారు. కొందరు రంగులువేసిన గరగకుండలు, తలమీద పెట్టుకుని నాట్యం చేస్తున్నారు. మరి కొందరు వాళ్ళ నాట్యానికి అనుగుణంగా డప్పులు వాయిస్తున్నారు.

జాతరలో ఆనాటి విశేషమేమంటే, జమీం దారు వేషము. ఆ గ్రామంలోని ఒక వ్యక్తి జమీందారులా వేషంవేసుకుని, ఏనుగుమీద ఊరేగుతున్నాడు. జనం అతడికి నిజమైన జమీందారుకు చేసే మర్యాదలన్నీ ఘనంగా చేస్తున్నారు.

సన్యాసి, చిన్నారాయుడికి ఏనుగుమీద వున్నవాణ్ణి చూపుతూ, "ఈ జాతర లోగడ రెండుసార్లు చూశాను. జమీందారు వేషధారి వైభవం గమనించు. మనిషి తనకు లభించని దాన్ని, ఇతరులలోనైనా ఊహించుకుని తృప్తి పడతాడు. కొంచెంసేపయ్యాక అతడి పరిస్థితి ఎలా వుంటుందో చూడు!'' అన్నాడు.

ఆ మాటలు విన్న పక్కనున్నవాడొకడు, "ఇప్పటి జమీందారు పూర్వులలో ఒకాయన కడుపేదవాడు. తను జమీందారు కావాలన్న కోరికతో జాతరలో జమీందారువేషం వేసి, నాలుకపై చిన్న త్రిశూలం గుచ్చుకుని,





పుంగమ్మ అమ్మవారి ముందు నాట్యం చేసే వాడట! అయనతర్వాత జమీందారయ్యాడు. అయితే, తర్వాతి తరాలవారిలో రాజసం మొలకెత్తింది. కానీ, ఆ పాత ఆచారాన్ని కొనసాగించడానికి, ఇలా నాలుకలో శూలం గుచ్చుకోగల పేదవాణ్ణి ఎన్నుకుంటున్నారు," అన్నాడు.

ఆ వెంటనే చిన్నారాయుడు, "తప్పేముంది! డబ్బులో సుఖం వున్నదంటే ఏమైనా చేయొచ్చు. అయితే, భయం కలిగించేలా ఇలా నాలుక మీద శూలాలు గుచ్చుకుని, జమీందారు కావాలనుకునేవాణ్ణి క్షమించ కూడదు," అన్నాడు కోపంగా.

సన్యాసి నవ్వి, "మనం జాతరపూర్తయ్యాక రేపు ఉదయం, జమీందారువేషం వేసిన వ్యక్తి ఇంటికి వెళదాం," అన్నాడు.

ఇందుకు చిన్నారాయుడు సరేనన్నట్టు తల వూపాడు. ఇద్దరూ జాతరవెనకే వెళ్ళి గుడి దగ్గరకు చేరుకున్నారు. గుడి చేరుకోగానే, జమీందారువేషం వేసిన వ్యక్తి, ఏనుగు దిగి వేషం విప్పేసి, డప్పుల మోతకు అనుగుణంగా నాట్యం ప్రారంభించాడు. ఆ సమయంలో ప్రజలతన్ని అరటిపళ్ళతో కొట్టినా చలించలేదు. గుడి పూజారి, అతడికి అసలు జమీందారు వంశమువారు పంపిన కానుకలు ఇచ్చాడు.

మర్నాడు తెల్లవారింతర్వాత సన్యాసి, చిన్నారాయుడు జమీందారువేషం వేసిన వాడింటికి వెళ్ళారు. వాడిది చిన్న పూరిపాక. ఆ వేషం వేసినవాడి పేరు చలమయ్య. సన్యాసినీ, చిన్నారాయుణ్ణీ సాదరంగా ఆహ్వానించాడు.

చలమయ్య యువకుడు, ముప్పై ఏళ్ళు ఉంటాయి. అతడికి ఒక కొడుకు, కూతురు, ముసలి తల్లిదండ్రులు, పెళ్ళికావలసిన చెల్లెలు వున్నారు. చలమయ్య కూలిపని చేస్తాడు. అతడి తల్లిదండ్రులు కూడా ఖాళీగా కూర్చోరు, తాటాకులతో బుట్టలల్లుతారు. చలమయ్య భార్య, చెల్లెలు కూరగాయలమ్ముతారు.

చలమయ్య ఒకటికి రెండుసార్లు, కోరిన మీదట సన్యాసీ, చిన్నారాయుడూ వాళ్ళతో కలిసి భోజనం చేశారు. వాళ్ళు జాతరకు ముందు రోజున ఎంతెంత సంపాయించిందీ చెప్పుకుంటూ, ఒకరు పడిన శ్రమకు ఒకరు సానుభూతి చూపుకుంటూ, ఆనందపడడం చూసిన చిన్నారాయుడికి, తన ఇంట్లోవాళ్ళు గుర్తుకు వచ్చి బెంగ కలిగింది.

చలమయ్య జాతరలో తను ఎందుకు జమీందారువేషం వేసిందీ సన్యాసికీ, చిన్నారాయుడికీ చెబుతూ, "కొన్నితరాల క్రితం ఇప్పటిజమీందారు వంశంవాడు మా కులంలో పుట్టాడు. అతడు అమ్మవారికి, నిన్న నేను చేసిన విధంగా మొక్కుకున్నాడనీ, ఆ విధంగా జమీందారు అయ్యాడనీ చెప్పుకుంటారు. ఏ మూలో నాలోనూ జమీందారు కావాలని ఆశ వుంది. నాలుకమీద శూలం గుచ్చుకునే విద్య నేర్చుకునేందుకు ఎంత కష్టపడ్డాననుకున్నారు! ఆ సమయంలో నాకనిపించింది – ఈ కష్టాన్ని ఏదో ఒక పనిచేసి సంపాదనకు ఉపయోగిస్తే, పేదరికాన్ని జయించొచ్చని. అందుకే అందరం, చేతనైన పని ఏదో ఒకటి చేస్తున్నాం. నాలుకలో శూలం గుచ్చుకునే విద్యను, నా కొడుక్కు నేర్పను!" అన్నాడు.

ఆ సాయంత్రం చిన్నారాయుడు, సన్యాసికీ, చలమయ్యకూ కృతజ్ఞతలు చెప్పుకుని ఇంటికి వెళ్ళాడు. అతణ్ణి అంతదూరాన చూస్తూనే అందరూ ఆప్యాయంగా, "ఒరే, చిన్నా! నువ్వేం పని చెయ్యకపోయినా ఫర్వా లేదు. మమ్మల్ని వదిలిపెట్టి మాత్రం ఎక్కడికీ వెళ్ళకు," అన్నారు.

చిన్నారాయుడు, వాళ్ళకు జాతర సంగతీ, సన్యాసీ, చలమయ్య కుటుంబం గురించీ చెప్పి, "ఇప్పటికి నాకు తెలిసివచ్చింది, డబ్బు లేనివాడు డుబ్బుకు కొరగాడు. డబ్బు సంపాయించాలి. అందుకు శ్రమపడాలి. ఈ నిజం, అవివేకంకొద్దీ లోగడ నేను తెలుసుకోలేక పోయాను," అన్నాడు.

ఆనాటి నుంచీ చిన్నారాయుడు, తండ్రి అన్నలతోపాటు దొరికిన కూలిపనులు చేస్తూ, బద్ధకం ఎరుగని శ్రమజీవిగా పేరు తెచ్చుకున్నాడు.





చిల్లుసంచీ

కృష్ణాపురం గ్రామంలో రామశర్మ అనేపండితు డుండేవాడు. ఆయన అక్కడ ఒక గురుకుల పాఠశాలలో విద్యాబోధన చేస్తూండేవాడు. పిల్లలకు విద్య బోధించడమే జీవితలక్ష్యంగా భావించిన ఆయన బోధనాపద్ధతి చాలా సరళ తరంగా వుండేది. ఏనాడూ ఆయన విద్యార్థు లను కఠిన సాధనలకు లోనుచేసేవాడు కాదు.

ఒకనాడు దూరగ్రామం నుంచి ఒకరైతు, దిలీపుడనే తన పధ్నాలుగేళ్ళ కొడుకును రామ శర్మవద్దకు తీసుకువచ్చాడు. రామశర్మ, వాడికి ఏవేవో చిన్న పరీక్షలు పెట్టి పాఠశాలలో చేర్చు కున్నాడు.

కొద్దిరోజులు గడిచేసరికి, దిలీపుడి ప్రవర్తన మిగతావాళ్ళకన్న భిన్నంగా వుండడం రామ శర్మ గుర్తించాడు. వాడు తరగతిలో పాఠాలు శ్రద్ధగా వినేవాడు కాదు. తరచూ పాఠ్యపుస్త కాలు పోగొట్టుకునేవాడు. వ్యాయామశాల వైపు తొంగికూడా చూసేవాడు కాదు. భోజన శాలకు మాత్రం, తక్కినవాళ్ళకంటే ముందు హాజరవుతూండేవాడు. ఆ కారణంగా సంవ త్సరం తిరిగేసరికి, బాగా ఒళ్ళుచేసి బొద్దుగా తయారయ్యాడేకాని, వాడిలో బుద్ధిమాత్రం లవలేశం కూడా పెరగలేదు.

దిలీపుడిలోని ఈ అవలక్షణాలన్నింటినీ, తన సౌమ్యధోరణితో అనేకవిధాలుగా మంద లించి చూసి, చివరకు వాణ్ణి బాగుచేయడం తనవల్ల కానిపని అనే నిర్ణయానికి వచ్చాడు, రామశర్మ.

ఈ పరిస్థితుల్లో, పొరుగు గ్రామమైన రామాపురంలో వుంటున్న పెద్దగురువొకాయన, రామశర్మను చూడవచ్చాడు. కుశల ప్రశ్నల య్యాక రామశర్మ, పెద్దగురువుతో దిలీపుడి గురించి చెప్పి, "వాడికి విద్య నేర్పడం నావల్ల సాధ్యమయ్యే పనిగా కనిపించడం లేదు," అన్నాడు.

అంతా శ్రద్ధగావిన్న పెద్దగురువు, "ఇలాంటి వాళ్ళను లోకసామాన్యమైన చిన్న చిన్న ఉపా యాలతో తప్పక మార్చవచ్చు. ముందుగా

గవ్వల నిర్మలాదేవి

వాడిలో వున్న లోపాలేమిటో వాడే స్వబుద్ధితో తెలుసుకునేలా ప్రయత్నం చేయాలి. అది అంతగా ఫలించనప్పుడు, వాడి ప్రవర్తనలోని అసహజత్వాన్ని మనమే వివరించాలి. ఏది ఏమైనా, కొందరి విషయంలో గ్రంథవిద్యతో పాటు, అనుభవవిద్య కూడా అవసరమవుతుంది,'' అని, ఏం చేయాలో రామశర్మకు చెప్పి, తన గ్రామానికి తిరుగుప్రయాణమయ్యాడు.

ఆ మర్నాడు, రామశర్మ, దిలీపుణ్ణి పిలిచి, ''నిన్న మన పాఠశాలకు వచ్చిన పెద్దగురువుగారిని చూశావు గదా! ఆయన గ్రామం రామాపురం, ఒక ఆమడకన్న ఎక్కువ దూరం వుండదు. మన పాఠశాలలో లేని కొన్ని శాస్త్ర గ్రంథాలు ఆయన వద్ద వున్నవట, నువ్వు వెళ్ళి తీసుకురావాలి. అక్కడికి కాలినడకన పోయి రావచ్చు. ఇకపోతే, నీకు దారిలో తిండి ఖర్చులకుగాను కావలసిన డబ్బు, ఈ సంచీలో వున్నది,'' అంటూ దిలీపుడి చేతికి ఒక సంచి అందించాడు.

రామశర్మ తనకు పురమాయించిన పనికి దిలీపుడు తెగ పొంగిపోయాడు. వాడు మారు మాట్లాడకుండా సంచీ భుజాన వేసుకుని, కూనిరాగాలు తీస్తూ రామాపురానికి బైలుదేరాడు.

వాడు వెళుతున్నదారిలో ఒకచోట సంత జరుగుతున్నది. అక్కడ వాడికి కొన్ని తినుబండారాల అంగళ్ళు కనిపించాయి. వాడు ఒక అంగడి దగ్గరకు వెళ్ళి నిలబడి, గురువుగారిచ్చినడబ్బు తీద్దామని సంచీలో చెయ్యి పెట్టాడు. వాడి గుండె గుభేలుమన్నది. సంచీకి పెద్దచిల్లు తప్ప, అందులో చిల్లుగవ్వ లేదు!





అంగడి దగ్గరవున్నవాళ్ళలో ఒకడు, దిలీపుడి అవస్థ గమనించి, "ఆ డబ్బేదో నువ్వు వచ్చిన దారిలోనే పడిపోయి వుంటుంది. వెనక్కు వెళ్ళి వెతికి చూడు," అని సలహా ఇచ్చాడు.

ఆ సలహా దిలీపుడికి ఏమాత్రం రుచించలేదు. వాడిది అసలేస్థూలకాయం. మరీ తప్పనిసరైతే తప్ప వాడు ఏమాత్రం శరీరశ్రమనూ ఓర్చలేడు.

వాడు చాలా దిగులుగా సంత ప్రాంతాన్ని దాటి మెల్లగా మరికొంతదూరం పోయేసరికి, ఒక బిచ్చగాడు ఎదురుపడి, "అయ్యా, ఆకలి! ఏదైనా ధర్మం చెయ్యండి!" అంటూ చేయి చాచాడు.

దిలీపుడు విసుక్కుంటూ, తన దగ్గర ఏమీ లేదని చెప్పినా వాడు వదలక అతడి వెంట కొంతదూరం నడిచి ఏదో తిట్టుకుంటూ వెళ్ళిపోయాడు. ఆ మరుక్షణం, పక్కన వున్న చెట్ల గుంపులో నుంచి ఒక దృఢకాయుడు, దిలీపుడి ముందుకు వచ్చి, "ఆ సంచీలో వున్నదంతా ముందు బయటికి తియ్యి!" అన్నాడు ఆజ్ఞాపిస్తున్నట్టు.

దిలీపుడు వణికిపోతూ, "అయ్యా, సంచీలో ఏమీలేదు. ఇది చిల్లుసంచి!" అంటూ దొంగకు చూపించాడు. దొంగ పకాలున నవ్వి, "ఆహా, చిల్లుసంచీ భుజానవేసుకుని బయలుదేరావన్నమాట! మహాతెలివైనవాడివి," అంటూ, తిరిగి చెట్ల గుంపులోకి వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత కొంతసేపటికి, దిలీపుడు రామాపురం చేరి పెద్దగురువుగారింటికి వెళ్ళాడు. ఆయన, దిలీపుడి కోసమే ఎదురుచూస్తున్నట్టు, ఇంటి ముఖద్వారం దగ్గిరే నిలబడి వున్నాడు. దిలీపుడు తనను సమీపించగానే ఆయన, వాణ్ణి ఒకసారి పరీక్షగా చూసి, "బాగా అలిసినట్టున్నావు. ముందు ఏదైనా తిని కాస్త సేద తీరు," అన్నాడు ఆదరంగా.

ఆ మాటలతో దిలీపుడు కళ్ళనీళ్ళపర్యంతమైపోతూ, తాను రామాపురం వస్తూ దారిలో ఎదుర్కొన్న చిక్కులన్నీ చెప్పి, "వీటన్నిటికీ మూలకారణం, ఈ చిల్లుసంచీ!" అంటూ పెద్దగురువుకు సంచీ చూపించాడు.

పెద్దగురువు ఆప్యాయంగా వాడి భుజం తట్టి, "ఒరే, దిలీపూ! మీ గురువుగారు కావాలని ఈ చిల్లుసంచీ ఇచ్చాడనుకోను. ఏమైనా, అందులో డబ్బున్నదని ఆయన చెప్పాడు గనక, సంచీని ఒకసారి ఎలా వున్నదీ నువ్వు బయలుదేరినప్పుడే చూసుకుంటే సరిపోయేది. ఒకవేళ, ఆయన సంచీలో వుంచిన డబ్బు, చిల్లు కారణంగా దారిలో ఎక్కడో పడిపోయి వుండవచ్చు. వెనక్కు వెళ్ళి వెతక్కపోయావా?" అన్నాడు.

"అనుకున్నాను గురువుగారూ! ఒకతను అలాచేయమని కూడా చెప్పాడు. కాని, అలవాటులేని దూరపునడకవల్ల అప్పటికే కాస్త అయాసం మొదలైంది. అందువల్ల తిరిగి వెళ్ళలేకపోయాను," అన్నాడు దిలీపుడు విచారంగా.


"చూశావా, రోజూ వ్యాయామశాలకు వెళ్ళి, ఎంతో కొంత వ్యాయామం చేస్తే, ఆ కొద్దిపాటి నడక్కే ఆయాసం వచ్చేది కాదు. ఇక నుంచి రోజూ వ్యాయామశాలకు వెళుతూవుండు," అన్నాడు పెద్దగురువు.

"అలాగే తప్పక వెళతాను," అన్నాడు దిలీపుడు తలవంచి.

"మరొకసంగతి!" అంటూ పెద్దగురువు, వాడికేసి పరీక్షగా చూస్తూ, "సంవత్సరకాలం గురుకులంలో వున్నా, నీకు చదువుగాని, అంతో ఇంతో లోకజ్ఞానంగాని అబ్బినట్టు లేదు. అది చిల్లు సంచీ అని తెలిశాక, దాన్ని అవతల పారేసి వుంటే-బిచ్చగాడూ, దొంగా కారణంగా నీకెలాంటి ఇబ్బందీ కలిగేదికాదు, అవునా?" అని అడిగాడు.

అవునన్నట్టు తల ఊపాడు, దిలీపుడు. అప్పుడు పెద్దగురువు, వాణ్ణి పక్కనవున్న బల్లమీద కూర్చోమని, తను ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుంటూ, "ఒరే, ఈ రోజు నీకు ఎదురైన సమస్యలన్నిటికీ అసలు కారణం, నీ అమాయకత్వం. గురువు నేర్పే విద్యపట్ల తగినంత శ్రద్ధ చూపడం అలవరుచుకో. నేర్చుకున్న విద్యను సార్థకం చేసుకోవాలన్న తపన నీలో కలగాలి. అప్పుడు జ్ఞానం దానంతటదే వస్తుంది. తెలుసుగదా - సముద్రం దాటుదామనుకున్న హనుమంతుడికి, శ్రీరాముడు పడవ అందించలేదు కదా!" అన్నాడు.

ఇంత చెప్పిన తర్వాత, దిలీపుడికి తనలో వున్న లోపమేమిటో అర్థమైంది. వాడు పెద్ద గురువు ఇచ్చిన గ్రంథాలు తీసుకుని, తన గురుకుల పాఠశాలకు ఉత్సాహంగా తిరిగి వచ్చాడు. అది గమనించిన గురువు రామశర్మ పెద్దగురువు సలహాప్రకారం తను ఉపయోగించిన చిల్లుసంచీ, బిచ్చగాడు, దొంగల ప్రభావం, దిలీపుడిలో కలిగించిన మార్పుకు చాలా సంతోషించాడు.





పట్టుపరిశ్రమ పుట్టినిల్లు!



పట్టుచీరలు అనగానే మనకు కాంచీపురం, ధర్మవరం, మైసూరు, ముర్షిదాబాద్, వారణాసి, కాశ్మీరు మొదలైన ప్రాంతాలు గుర్తుకు వస్తాయి. అయితే, మనదేశంలోని ఈ ప్రాంతాలకు సంప్రదాయ పట్టుపరిశ్రమ తొలుత గుజరాత్ నుంచే విస్తరించిందని చెబుతారు. దక్షిణప్రాంతంలోని నేతగాళ్ళు, ముర్షిదాబాద్, వారణాసి నేతగాళ్ళు తమ పూర్వీకులు గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంవారని భావిస్తారు. 14వ శతాబ్దంలో గుజరాత్‌లోని పట్టుపరిశ్రమకు నిలయమైన ఒక పట్టణం ఘోర అగ్నిప్రమాదానికి లోనుకావడంతో అక్కడి పట్టునేతగాళ్ళు వివిధప్రాంతాలకు వలస వెళ్ళిపోయారని ఒక శిలాశాసనం చెబుతున్నది. అయితే 8వ శతాబ్దానికి పూర్వమే ఇక్కడి పట్టునేతగాళ్ళు దేశంలోని వివిధప్రాంతాలకు వలస వెళ్ళిపోయారని మరికొన్ని రికార్డులు తెలియజేస్తున్నాయి.



నిరసన దీక్ష!

సాధారణంగా అధికారంలో ఉన్నవారు, తమ కోరికలను వినలేదంటే, వారిని అంగీకరించేలా చేయడానికి ప్రజలు ధర్నాలు, ఘెరావ్‌లు చేస్తూ ఉంటారు. కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు, నిరసన భైటాయింపులు చేయడం సర్వసాధారణమైన విషయం. అయితే ఇది ఆధునికయుగంలో ఆరంభమైన పద్ధతి అనుకుంటే పొరబాటే. ఎందుకంటే, శతాబ్దాలనాటి మన ప్రాచీన 'స్మృతు'లలో సైతం వీటి ప్రస్తావన ఉంది. ఘెరావ్‌ను 'అచరిత' అని చెప్పేవారు. సాధారణ ప్రజలే కాకుండా పాలకులు, మంత్రులు, అస్థాన ఉద్యోగులు కూడా తమ కోరికలను ఒప్పించడానికి ధర్నాలకు దిగేవారని ఈ గ్రంథాలు తెలియజేస్తున్నాయి. భైటాయింపులు, నిరసనలు, నిరాహారదీక్షలు, ఆత్మాహుతులు అంటూ పోరాట విధానాలు రకరకాలుగా ఉండేవని ఈ గ్రంథాలద్వారా తెలుస్తున్నది!

ఝార్ఖండ్ జానపద కథ

మనదేశంలో ఇటీవల ఏర్పాటు చేయబడిన నూతన రాష్ట్రం ఝార్ఖండ్. 2000 నవంబర్ 15 వతేదీ ఈ కొత్త రాష్ట్రం ఏర్పాటయింది. బీహార్‌లోని చోటానాగ్‌పూర్ పీఠభూమి, సంథాల్ పరగణాలు కలిపి రూపొందించ బడిన ఈ రాష్ట్ర విస్తీర్ణం 79,714 చ.కి.మీ. 2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 2,69,09,428. మన రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల జనాభాతో పోలిస్తే ఇది 13 వ స్థానంలో ఉంది.

తూర్పువైపున పశ్చిమ బెంగాల్, పడమర చట్టీస్‌ఘడ్, దక్షిణంగా ఒరిస్సా, ఉత్తర దిశలో ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు సరిహద్దులుగా ఉన్నాయి. లోహార్దా జిల్లా తప్ప రాష్ట్రంలోని తక్కిన 21 జిల్లాలూ పొరుగురాష్ట్రాలను సరిహద్దులుగా కలిగి ఉండడం విశేషం.

ఒకప్పటి బీహార్ వేసవి రాజధాని రాంచీ ఇప్పుడు ఝార్ఖండ్ రాజధానిగా ఉంటున్నది. ఝార్ఖండ్‌లో ప్రధానంగా సంథాలీ, హిందీ, ఉర్దూ భాషలనుమాట్లాడే ప్రజలు ఉన్నారు. ముండారి, కురుఖ్, ఖోర్తా, నాగ్‌పురియా, సద్రి, ఖారియా, పంచ్ పరాగ్నియా, హో, మాల్తో మొదలైన భాషలు మాట్లాడే గిరిజనులు రాష్ట్రంలో ఉన్నారు.

ఈరోజే!

విశ్వసృష్టి ప్రారంభమైన కాలంలో సృష్టికర్త సింగీ బోంగా, భూమిని సృష్టించాలని సంకల్పించాడు.

భూమితోపాటు స్త్రీ పురుషులనూ, చెట్టుచేమ లనూ, నదీనదాలనూ, కొండలూ కోనలనూ, పక్షులనూ, జంతువులనూ సృష్టించాడు. వీటన్నిటితో పాటు 'సింగీ'ని అంటే సూర్యుణ్ణికూడా సృష్టించాడు.

సింగీబోంగా సృష్టించినవాటిలో ఆయన తన అంశతో, పేరుతో సృష్టించిన 'సింగీ' అనే సూర్య గోళం చాలా ప్రధానమైనది; విశిష్టమైనది.

సూర్యుడు జీవరాశులకన్నిటికీ వెలుతురునూ, వెచ్చదనాన్నీ ఇవ్వసాగాడు. చెట్టుచేమలు పుట్టి పెరగడానికీ, రకరకాల పంటలు పండడానికీ, పూలు పూయడానికీ, కాయలు కాయడానికీ, అవి పండ డానికీసూర్యరశ్మి దోహదపడేది. సకాలంలో వానలు



కురిసేవి. ఎటుచూసినా పచ్చటిమైదానాలూ, పైరు పంటలూ కనులపండుగ చేయసాగాయి!

అందరికీ చాలినంత ఆహారధాన్యాలూ, ఫలాలూ లభించడంతో ప్రజలందరూ కష్టపడి పనిచేసుకుంటూ, కాలం వెళ్ళబుచ్చసాగారు.

తన సృష్టిని చూసి సింగీబోంగా తృప్తిగా తల పంకించి మందహాసం చేశాడు.

సూర్యుడు ఆకాశంలో నిరంతరం ప్రకాశిస్తూనే ఉండేవాడు. అస్తమయం అన్నది లేదు.అందువల్ల ప్రజలకు పగలేగాని, రాత్రి అన్నది లేకపోయింది. బాగా అలసిపోయేంతవరకు ప్రజలు కష్టపడి పనిపాటులు చేసుకుంటూ ఉండేవారు. పనులు చేసుకోవడానికీ, విశ్రాంతి తీసుకోవడానికీ నిర్ణీత సమయం అంటూ లేకపోయింది. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైనప్పుడు పనులు చేసుకుంటూ, ఆకలివేసినప్పుడు తింటూ, అలిసిపోయినప్పుడు నిద్రపోయేవారు!

ఒకనాడు సింగీ బోంగా తాను సృష్టించిన భూలోకం ఎలా ఉందో చూడాలని వచ్చాడు. మనుషులు పొలాల్లో పనిచేస్తూ కనిపించారు.

"ఈ పొలాల్ని ఎప్పుడు దున్నారు?" అని వారిని అడిగాడు సింగీ.

"ఈరోజే," అన్నాడు ఒక మనిషి.

"ఆ పెద్ద గుంటను ఎప్పుడు తవ్వారు?" అని అడిగాడు సింగీ.

"ఈరోజే," అని సమాధానమిచ్చాడు మరొక మనిషి.

"తోటను ఎప్పుడు వేశారు?" అని ప్రశ్నించాడు సింగీ.

"ఈరోజే," అని బదులు పలికిన మూడో వ్యక్తి, "ఉన్నది ఒక్కరోజే కదా? ఏది జరిగినా అది ఈరోజే కదా జరిగిఉంటుంది? మరో రోజుఎలా అవుతుంది?" అన్నాడు ఆశ్చర్యంగా.

సింగీ మౌనంగా అక్కడి నుంచి మరికొంచెం ముందుకు వెళ్ళాడు. ఇద్దరు పిల్లలతో ఒక స్త్రీ ఎదురుపడింది.



"నీ కొడుకు ఎప్పుడు పుట్టాడు?" అని అడిగాడు సింగీ ఆ స్త్రీని.


"ఈరోజే," అన్నది స్త్రీ.

"కూతురు పెద్దదిలాగున్నది! ఆ పాపాయి ఎప్పుడు పుట్టింది?" అని అడిగాడు సింగీ.

"ఈరోజే! అవునూ, ఎందుకలా అడుగుతున్నావు?" అని ఎదురుప్రశ్న వేసింది ఆ స్త్రీ.

ఇప్పుడు సింగీకి ఆశ్చర్యం కలగలేదు. అడిగిన ప్రతి ప్రశ్నకూ వాళ్ళు అందరూ 'ఈరోజు' అని ఎందుకు సమాధానం చెబుతున్నారో ఆయనకు అర్థమయింది. వాళ్ళకు ఉదయాస్తమయాలు లేవుగనక, రాత్రులు లేవు. రాత్రికీ, పగలుకూ తేడా తెలియదు. కాలభాగాలు తెలియవు. కాలం అంటే అసలు తెలిసే అవకాశమే లేదు. ఉన్నదల్లా ఒక్కటే. అదే సుదీర్ఘమైన ఒకేరోజు! ఈరోజు!!

ఈ సమస్యకు ఒక పరిష్కారం చూపాలని సింగీబోంగా నిర్ణయించాడు. ఆయన సింగీని పిలిచి, "నువ్వు సాయంకాలం అస్తమించి మరునాడు పొద్దున ఉదయించాలి. అప్పుడే మనుషులు వెలుతురులో పనిచేసి చీకటి పడగానే విశ్రాంతి తీసుకోగలరు. మళ్ళీ నువ్వు ఉదయిం



చాక పనులు మొదలు పెట్టడంతో పాటు, ఇది ఒకే రోజుకాదు; నిన్నటికన్నా భిన్నమైన కొత్తరోజు అని గ్రహించగలరు!'' అన్నాడు.

సింగీ అందుకు అంగీకరించాడు. మెల్లగా పడమటి దిశను చేరి అస్తమించాడు. హఠాత్తుగా చిమ్మచీకటి అలముకోవడంతో మనుషులకు ఏం జరిగిందో తెలియలేదు. ఏం చేయాలో దిక్కు తోచలేదు. హడలిపోయారు. అటూ ఇటూ పరిగెత్తారు. అలా పరిగెత్తేప్పుడు కాళ్ళకు అడ్డుతగిలి కొందరు కింద పడ్డారు. కొందరు గోతుల్లో పడ్డారు. మరికొందరు చెట్లకు ఢీకొని గాయపడ్డారు. చెట్లపై ఆడుకుంటూన్న పిల్లలు దభీదభీమంటూ కింద పడ్డారు. చీకటివల్ల ఏమీ కనిపించకపోవడంతో చేతుల్లోని పాత్రలు జారి కిందపడిపగిలిపోయాయి. ఎవరికీ ఏం చేయాలో పాలుపోలేదు.

ఆఖరికి వాళ్ళ నాయకుడు గొంతెత్తి, ''అందరూ అలాగే పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఈ చిమ్మచీకట్లో ఎవరమూ ఏమీ చేయలేము,'' అని సలహా ఇచ్చాడు.

అందరూ అలాగే చేశారు. ఆ విధంగా రాత్రుల్లో నిద్రపోవడం ఆరంభమయింది.

మరునాడు సూర్యోదయం కాగానే అందరూ వెలుగును చూసి మళ్ళీ పనులలో నిమగ్నులయ్యారు.

ఇప్పుడు ప్రజలు మునుపటికన్నా సుఖంగా ఉన్నారు. వెనకటిలా అలసిపోయేంత వరకు పొలం పనులు చేయవలసిన అవసరం లేదు. చీకటిపడగానే పనులు మాని హాయిగా నిద్రపోతున్నారు. పనులు చేసుకోవడానికీ, నిద్రించడానికీ నిర్ణీతసమయాలు లభించడంతో సంతోషించారు.

అయితే, ఇప్పుడు మరొక సమస్య ఎదురయింది. సూర్యాస్తమయం అయ్యాక చీకటి కమ్ముకోవడంతో ఏదీ కనిపించడం లేదు. ఆకాశంలో చుక్కలున్నప్పటికీ అవి ఎక్కడో మిణుకు మిణుకుమంటూండడం వల్ల ఆ వెలుగు చాలడం

సహజ వనరులు

ఝార్ఖండ్ అంటే అడవిదేశం అని అర్థం. సముద్రమట్టానికి 915 మీ. ఎత్తయిన పీఠభూమిలో రాష్ట్రం విస్తరించి ఉంది. పీఠభూమిలో దట్టమైన అడవులతో నిండిన కొండలు ఉన్నాయి. కొండలమధ్య కోనల్లో అనేక నదులు, ఉపనదులు ప్రవహిస్తున్నాయి.

ముడి ఇనుము, నేలబొగ్గు, మైకా, బాక్సైట్, రాగి, క్రోమనైట్, సున్నపురాయి, బంగారం, అల్యూమినియం, చైనా క్లే, సిలికా మొదలైనవి ఇక్కడి భూమినుంచి పుష్కలంగా లభిస్తున్నాయి. భారతదేశంలో ఉన్న నేలబొగ్గులో 37 శాతం, రాగిలో 40 శాతం, ఇనుములో 22 శాతం, మైకాలో 90 శాతం ఇక్కడే నిక్షిప్తమై ఉన్నది.

గిరిజనుల భూమి



ఈ రాష్ట్రంలో రకరకాల గిరిజనులు నివసిస్తున్నారు. రాష్ట్ర జనాభాలో 30 శాతం మంది గిరిజనులే. గిరిజనులలో దాదాపు ముప్ఫై తెగలవాళ్ళు ఉన్నారు. సాధారణ ప్రజలకూ వీరికే కాకుండా తెగలమధ్య కూడా తేడాలు స్పష్టంగా కనిపిస్తాయి. సంథాల్, ఓరవోన్, ముండా, ఖరియా, హో, కెరో, ఖేర్వార్‌లు, కోర్వాలు, చిహోర్‌లు ఇక్కడి తెగలలో ప్రధానమైనవి.

కళ, హస్తకళలలో గిరిజనులు సంపన్నమైన సంప్రదాయాలను కలిగిఉన్నారు. 5000 సంవత్సరాలకు పూర్వం నుంచి ఉన్న శిలాచిత్రాలు, దీనికి ప్రబల సాక్ష్యం. రాష్ట్ర గిరిజనులు వేసే చిత్రాలశైలీ విధానాలలో సంథాలీ భిట్టిచిత్ర, ఓరవోన్ భిట్టిచిత్ర, జాదోపాటియా ముఖ్యమైనవి.

లేదు. దారిలో ఎత్తుపల్లాలు తెలియక కింద పడేవారు. పెట్టిన వస్తువులు ఎక్కడున్నాయో తెలియక దేవులాడేవారు. వాటిని కిందపడవేసి పగుల గొట్టేవారు. ఆ విధంగా చీకటిపడగానే, నిద్ర పోయేంతవరకూ వాళ్ళ బతుకులు గందరగోళంగా తయారయ్యాయి.

సింగీ బోంగా మళ్ళీ ఒకసారి వాళ్ళను చూడడానికి వచ్చాడు. "పగలూ, రేయీ ఏర్పడడంతో ఇప్పుడు మీ జీవితాలు సుఖంగా సాగుతున్నవి కదా?" అని అడిగాడు ఎదురుపడ్డ ప్రజలను.

"సుఖంగానే ఉన్నాయిగాని, ఒకచిన్న చిక్కు. తెల్లవారగానే ఉత్సాహంగా పనిపాటులకు దిగుతున్నాం. అయితే, సాయంకాలం చీకటి పడగానే ఒకరినొకరు చూడలేకపోతున్నాం. నడిచేప్పుడు పడి, గాయపడుతున్నాం. పాత్రలను పగలగొడుతున్నాం. రాత్రుల్లో కూడా సింగీని పంపడం సాధ్యపడదా?" అన్నారు ప్రజలు ముక్తకంఠంతో.

"సాధ్యపడదు. సింగీని పంపలేను. నా ఆనతి ప్రకారం ఆయన ప్రతి సాయంకాలం అస్తమించవలసిందే. అయితే మీకు వేరొక కానుక ఇస్తాను. అది కొంచెం తక్కువ వెలుతురుతో ఉంటుంది. దాని చల్లని కాంతిలో మీరు చూడగలరు. కాని పనులు చేసుకోలేరు. ఏ ఏ వస్తువులు ఎక్కడెక్కడున్నాయో చూసి, సులభంగా గుర్తించగలరు. చిన్నచిన్న పనులు చక్కబెట్టుకోవడానికి మీకు 'చందు'ను బహూకరిస్తున్నాను," అన్నాడు సింగీ.

ఆ తరవాత ఆయన చంద్రుణ్ణి సృష్టించాడు. తూరుపుదిశలో బంగారు బంతిలా ఉదయించిన అందాల చంద్రబింబం చల్లని వెన్నెలలు వెదజల్లుతూ పైకి ఎగసింది. ఆ వెలుతురులో మనుషులు ఒకరినొకరు స్పష్టంగా చూసుకోగలిగారు. ఆనందంతో గెంతులువేశారు. నిండుచందమామ నిద్రకు భంగం కలిగించని చల్లని కిరణాలను వెదజల్లసాగింది.

పగటిపూట సింగీతో, రాత్రుల్లో చందూతో వాళ్ళ జీవితం హాయిగా గడిచిపోసాగింది. క్రమేణా వాళ్ళకు రాత్రి, పగలు, నిన్న, నేడు, రేపు అనే కాల ప్రమాణాలు కూడా తెలియవచ్చాయి!



పన్నెండేళ్ళవాడి సామర్థ్యం!

నైరుతి లండన్‌లో ఉంటూన్న పన్నెండేళ్ళ రుఫస్ పొలాక్ ఆ రోజు బడినుంచి ఎప్పటిలాగే ఇంటికి వచ్చాడు. ఇంట్లో తల్లి జిల్ పార్కర్ కనిపించలేదు. మర్నాడు వస్తుందిలే అనుకున్నాడు. అప్పుడూ రాలేదు. తల్లి ఈరోజైనా రాగలదన్న ఆశతో బడినుంచి ఇంటికి వచ్చాడు. కాని పన్నెండు రోజుల వరకు రాలేదు. ఆఖరికి వాడి తల్లితో పనిచేసే ఉద్యోగిని ఇన్ని రోజులుగా ఆమె కార్యాలయానికి రాలేదు ఏమిటా అని సంగతి తెలుసుకోవడానికి వాళ్ళ ఇంటికి వచ్చింది. అప్పుడే తెలిసింది పన్నెండు రోజులుగా కుర్రవాడు వంటతోసహా అన్ని పనులూ తనే చేసేసుకుంటున్నాడని! తనతల్లి రాలేదేమిటా అనే విచారం లేకుండా అతడు తన పనులు తాను చేసుకుపోతున్నాడే తప్ప అతడు ఆ సంగతి పోలీసులకుకూడా తెలియజేయలేదు! ఆ తరవాత అతడి తల్లి, సమీపంలోనే ఉన్న హోటల్‌లో ఉన్నట్లు తెలియవచ్చింది. బిడ్డను నిర్లక్ష్యం చేసినందుకు ఆమెపై కేసుపెట్టారు.



ఎగిరే రైలు!



అత్యధిక జనాభాగల చైనా 'షాంఘై' నగరంలో, జర్మనీ తయారుచేసిన అత్యధిక వేగంగల 'మాగ్లేవ్' రైలు నడుస్తోంది. అది ఇటీవల పుదోంగ్‌జిల్లానుంచి 31 కి.మీ. దూరంలో ఉన్న విమానాశ్రయం వరకు వెళ్ళి, 1.4 నిమిషాలలో గంటకు 400 కి.మీ. వేగంతో తిరిగి వచ్చింది. అప్పుడు ఆ రైల్లో చైనా ప్రధాని ఝూ రోంగ్జీ, జర్మనీ ప్రధాని ఛాన్సలర్ గేర్హార్డ్ ష్రూడర్ ఉన్నారు. ఈ రైలుబండి, అయస్కాంతం సాయంతో, పట్టాలపైనుంచి కొన్ని మిల్లీమీటర్ల ఎత్తున గాలిలో తేలుతూ ఎగిరి వెళుతుంది. విమానాశ్రయానికి వెళ్ళిరావడానికి మామూలు టాక్సీలో అయితే ఒక గంటసేపు పడుతుంది.



తనకోపమే తనశత్రువు

రాముడికి కోపం ఎక్కువ. తగ్గించుకోమని ఎంతచెప్పినా వాడి తలకెక్కేది కాదు. తల్లిదండ్రుల గారాబం వల్లనే, వాడి కోపం తగ్గడం లేదని, అందరూ అనేవారు. అందుకని, ఒక రోజున రాముడి తల్లి, తండ్రి వాణ్ణి గారాబం చెయ్యకూడదని గట్టిగానిర్ణయించుకున్నారు.

ఆ రోజు ఉదయం రాముడు నిద్ర లేస్తూనే తల్లితో, ''నాకు ఏదైనా తొందరగా తినడానికి పెట్టు. కాలవగట్టు దగ్గర నా స్నేహితులతో ఆటలాడుకోవాలి,'' అన్నాడు.

''పొద్దున్నే లేస్తూనే ఆటలేమిటి? పెరట్లో పది మొక్కలకు పాదులు తీసిరా, అప్పుడే నీకేదైనా పెడతాను,'' అన్నది తల్లి.

రాముడికి కోపం వచ్చి, ఆ రోజుకు ఇంట్లో ఏమీ తిననన్నాడు. తల్లి కంగారుపడి, వాణ్ణి బ్రతిమాలడం మొదలుపెట్టింది. ఇంకెప్పుడూ పని చెప్పనన్నది. కానీ ఆమె బ్రతిమాలినకొద్దీ వాడి కోపం పెరిగిందే కానీ తగ్గలేదు. ఆమె కళ్ళనీళ్ళతో భర్తకు సంగతి చెబితే, ఆయన చిరాకుపడి, ''ఇలాగే వాణ్ణి పాడుచేస్తున్నాం. పన్నెండేళ్ళొచ్చాయి. ఆటలే తప్ప ఇంట్లో ఏ పనీ చెయ్యడు. పెరట్లో తోటపని చేస్తేకానీ వాడికి తిండి పెట్టకు, తెలిసిందా!'' అన్నాడు.

ఈ మాటలు రాముడు విన్నాడు. వాడి కోపం ఇంకా పెరిగిపోయింది. వాడు కాలవ గట్టుకు ఆటలకు వెళ్ళిపోయాడు. అప్పటికి వాడి స్నేహితుడొక్కడే వున్నాడు. వాడు వెంట తెచ్చుకున్న అటుకులు, బెల్లం తింటున్నాడు.

''నాక్కూడా కొంచెం పెట్టు!'' అని అడిగాడు రాముడు.

''నాకు చాలా ఆకలిగా వుంది. ఇవి నాకే చాలవు,'' అన్నాడు స్నేహితుడు.

రాముడికి వాడిమీద కోపం వచ్చి, ''నీతో మాట్లాడను, ఫో,'' అన్నాడు.

మిగతా స్నేహితులు వచ్చాక, వాళ్ళు తెచ్చుకున్నదేమైనావుంటే తినాలని వాడనుకున్నాడు.

శ్రీరామకమల్



కానీ ఆ రోజు వాళ్ళంతా, ఇంటిదగ్గర తల్లి పెట్టిన అన్నం తిని వచ్చారు. వాళ్ళు వెంట ఏమీ తెచ్చుకోలేదు.

రాముడికి వాళ్ళందరి మీదా కోపం వచ్చింది. వాడక్కడి నుంచి కదిలి, దూరంగా ఒక చెట్టు కింద పెసరట్లు వేస్తూన్న అవ్వ దగ్గరకు వెళ్ళి, తనకొక పెసరట్టు పెట్టమన్నాడు. అవ్వ డబ్బు అడిగింది. రాముడు డబ్బులు లేవంటే, పెసరట్టు పెట్టనన్నది. దాంతో రాముడికి కోపంవచ్చి, అవ్వ తెచ్చుకున్న పెసరట్ల పిండి బుట్టను కాలితో తన్నబోయాడు. ఆ పక్కనే వున్న అవ్వ పెంపుడు కుక్క అది చూసి గట్టిగా మొరిగింది. రాముడు భయపడి వెనక్కు తిరిగి పరిగెత్తాడు. కుక్క వాణ్ణి కొంతదూరం తరిమి వదిలేసింది.

దారిలో ఒకరైతు వాణ్ణి ఆపి, ''ఎందుకలా పరుగెడుతున్నావు?'' అని అడిగాడు.

రాముడు, రైతుకు తన ఆకలి కథ చెప్పుకున్నాడు. ''అలాగా, పాపం! నా పొలంలో పండిన వంకాయలను గుట్టగా పోశాను. వాటిలోంచి పెద్దవాటిని, చిన్నవాటిని ఏరి రెండు గుట్టలు చేయాలి. నువ్వాపని చేస్తే నీకు కడుపునిండా పిండివంటలతో భోజనం పెడతాను,'' అన్నాడు రైతు.

''మా ఇంట్లోనే పనిచెయ్యనివాణ్ణి, నీ పొలంలో పనిచేస్తానా? నన్నిలా అడగడానికి నీకెంత ధైర్యం!'' అంటూ, రాముడు అక్కడున్న ఒక చిన్న రాయి తీసి రైతు మీద విసిరి పరిగెత్తసాగాడు.

రైతువాణ్ణి కొంతదూరం తరిమి వదిలేశాడు. అలా సాయంత్రం దాకా చాలామందితో గొడవ పడ్డాడు రాముడు. అప్పటికి వాడికి ఆకలి బాగా పెరిగి నీరసం మొదలైంది. వాడు కొంత దూరం నడిచి, ఊరి చివరవున్న ఆశ్రమం చేరుకున్నాడు. ఆ ఆశ్రమాన్ని శ్రీకృష్ణానందస్వామి నెలకొల్పాడు. అక్కడ ఆయన ప్రజలకు మంచిని బోధిస్తూంటాడు. పేదలకు నిత్యాన్నదానం జరుగుతూంటుంది.

రాముడు, శ్రీకృష్ణానందస్వామి దగ్గరకు వెళ్ళి, తన కథను చెప్పుకుని, ఆకలిగా వుందనీ అన్నం పెట్టమనీ అడిగాడు. స్వామి వాడి భుజం తట్టి, ''చీకటి పడేవరకూ అన్నదానం మొదలు కాదు. అంతవరకూ నేను చెప్పే నీతిబోధలు విను,'' అన్నాడు.

రాముడికి చాలా కోపం వచ్చింది కానీ వాడికిక ఎక్కడికీ వెళ్ళే ఓపిక లేదు. ఆ కారణంగా, అక్కడ అందరితోపాటూ కూర్చుని, స్వామి చేసే నీతిబోధలు వినసాగాడు. అలా కొద్దిసేపు జరిగాక, వాడికి ఓర్చలేని ఆకలివల్ల స్పృహతప్పి మూలుగుతూ అక్కడే పడిపోయాడు.

అది చూసిన స్వామి శిష్యులు, రాముడి ముఖం మీద నీళ్ళుచల్లి చేతులు పట్టుకుని లేవదీసి కూర్చోబెట్టారు. శ్రీకృష్ణానందస్వామి, రాముణ్ణి సమీపించి ఆప్యాయంగా భుజం తట్టి, తన శిష్యులతో, వెంటనే వాడికి భోజనం పెట్టమనీ, వాడు తిన్నతర్వాత, ఆ సంగతి తనకు కబురంపమనీ చెప్పాడు.

శిష్యులు, రాముడిని అన్నశాలకు తీసుకు పోయి తృప్తిగా భోజనం పెట్టారు. రాముడు వాళ్ళకు తను పొద్దుటినుంచీ ఎంత ఆకలితో వున్నదీ చెపుతూండగా స్వామి అక్కడికి వచ్చి, చిరునవ్వుతో, "రామూ, ఇప్పటికి నీ ఆకలి తీరింది గదా?" అని అడిగాడు.

దానికి రాముడు సంతోషంగా తలాడించాడు. అప్పుడు స్వామి, "తన కోపమే తన శత్రువంటారు! నువ్వు మీ అమ్మమీద అకారణంగా కోపం తెచ్చుకున్నావు. ఆ కోపం నిన్ను రోజంతా ఆకలితో బాధపెట్టింది. నీ స్నేహితులతో దెబ్బలాడేలా చేసింది. రోజంతా ఎందరో కొత్త శత్రువులను సృష్టించింది తప్ప, తిండి పెట్టలేదు కదా! కోపాన్ని పక్కన పెట్టడం కాకుండా, దాన్ని దూరంగా వుంచాలని గ్రహించు," అన్నాడు.

రాముడు తన తప్పు గ్రహించినట్టు తల వంచుకుని, "నా వల్ల చాలా పెద్ద పొరబాటు జరిగింది. ఇంట్లో నాన్నా,అమ్మా ఎంతకంగారు పడుతూంటారో ఏమో!" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. స్వామి వాణ్ణి ఓదార్చుతూ, "నువ్విక్కడకు వచ్చి నీ కథను చెప్పగానే, నా శిష్యుడొకణ్ణి నీ ఇంటికి పంపి, నీ క్షేమసమాచారం అందేలా చేశాను. వాళ్ళేమీ కంగారు పడరు కానీ ఇకనుంచి కోపాన్ని విడిచిపెట్టి వివేకంతో ప్రవర్తించు," అని, తన శిష్యుణ్ణి తోడిచ్చి, రాముణ్ణి ఇంటికి పంపాడు.

మర్నాడు రాముడు తన మిత్రులతో కలిసి, స్వామి చెప్పే నీతి పాఠాలు వినడానికెళ్ళాడు. ఆరోజాయన అక్కడున్నవారందరికీ, "తన కోపమే తనశత్రువు," అని చెబుతూ, నిన్నటి రాముడి కథను రసవత్తరంగా వినిపించాడు.

"కథలంటే ఏమో అనుకున్నాను. అవి నిత్యజీవిత సత్యాలు!" అనుకున్నాడు రాముడు. ఆ రోజునుంచీ వాడు ఎక్కడ నీతి కథ వినిపించినా, దానిని శ్రద్ధగా విని ఒంట పట్టించుకుని, తన ప్రవర్తనను మార్చుకుంటూ వచ్చి, "రాముడు మంచి బాలుడు" అని ఇంటా బయటా కూడా పేరు తెచ్చుకున్నాడు.



మనదేశం గురించి తెలుసుకుందాం

స్వాతంత్ర్యం తరవాత మనదేశం వివిధ రంగాలలో ఎంతో పురోగతినీ, అభివృద్ధినీ సాధిస్తున్నది. వివిధరంగాలలో మనం సాధించిన అభివృద్ధిని ఈ క్విజ్ ద్వారా తెలుసుకుందాం.

1. భారత అణుశక్తి కమిషన్ తొలి అధ్యక్షుడు ఎవరు?
2. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఎప్పుడు నెలకొల్పబడింది? ఆ అవార్డు తొలిగ్రహీత ఎవరు?
3. అంటార్కిటికాకు పరిశోధనల కోసం వెళ్ళిన భారతశాస్త్రజ్ఞుల బృందానికి నాయకత్వం వహించిన వారెవరు? వాళ్ళు ఆ మంచుఖండాన్ని ఏ సంవత్సరంలో చేరుకున్నారు?
4. 1989 నవంబర్‌లో ఒక భారతజట్టు హిమాలయాలను అధిరోహించింది. ఆ జట్టు చేపట్టిన సాహసయాత్ర ప్రత్యేకత ఏమిటి?
5. 1989 లో ఏసియన్ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌ను సాధించిన తొలి భారతీయుడు ఎవరు?
6. 'ది బర్డ్ మేన్', 'ది స్నేక్ మేన్' అనే బిరుద నామాలుగల ఇద్దరు ప్రకృతి పరిశీలకులు ఎవరో మీకు తెలుసా?
7. మనదేశంలో దశాంశ ద్రవ్యవిధానం ఎప్పుడు అమలులోకి వచ్చింది?
8. 1953 వ సంవత్సరంలో మనదేశంకేసి ప్రపంచదృష్టిని ఆకర్షించిన సంఘటన ఏది?
9. సాహసకృత్యాలకు మనదేశంలో ఇచ్చే అత్యున్నత పురస్కారం ఏది?
10. 1988 లో మనదేశానికి చెందిన సుప్రసిద్ధ టెన్నిస్ క్రీడాకారుడికి యునెస్కో-మెయిన్ ఫేయిర్ ప్లే ట్రోఫీని ప్రదానం చేసింది. ఆయన పేరేమిటి?

(సమాధానాలు వచ్చే సంచికలో)

మార్చ్ క్విజ్ సమాధానాలు

1. హనుమంతుడు, పరశురాముడు, మహాబలి, వ్యాసుడు, విభీషణుడు, కృపుడు, అశ్వత్థామ.
2. కుబేరుడు.
3. ఛాయ.
4. మామిడిపండు.
5. శంతనుడు, భీష్ముడు.
6. సర్వదమనుడు.
7. శిఖండి.
8. అందరూ సూర్యవంశానికి చెందినవారే.
9. పార్థుడి అంటే అర్జునుడి తల్లి కుంతీదేవి.



విఘ్నేశ్వరుడు

వాతాపినగర మధ్యంలో ఉన్న మహాశిల విఘ్నేశ్వరశిల్పంగా రూపొందాలనే కోరిక అగస్త్యుడికి మిగిలిపోయింది. లోపాముద్ర చిత్రకళా ప్రవీణురాలు. ఆమె అక్కడకు వచ్చి మహాశిలను జాగ్రత్తగా పరిశీలించి చూసి, అది ఏ విధంగా రూపొందాలో అలాంటి విఘ్నేశుని రూపరేఖా చిత్తరువును అప్పటికప్పుడే తయారు చేసింది.

రేఖాచిత్రమైతే తయారైందిగాని, ఆ ప్రకారంగా మహాశిలను మలచగల శిల్పులు, శిల్పాచార్యులు ఎంత ప్రయత్నించినా లభించ లేదు. అగస్త్యుడు చింతాక్రాంతుడై ఎల్లప్పుడూ మహాశిల ఎదురుగా కూర్చొని, చిత్రపటాన్నీ, శిలనూ పదేపదే చూసుకుంటూ కాలం గడుపుతున్నాడు.

వచ్చినశిల్పాచార్యులందరూ చిత్రం చూసి, "ఇలాంటి శిల్పం మలచటం దేవశిల్పి విశ్వకర్మకో, దానవశిల్పి మయుడికో తప్ప ఇతరులకు ఏమాత్రం సాధ్యం కాదు!" అంటూ వెనక్కు జంకారు.

శిల్పులు ఉలులను మహాశిల మీద పరీక్షించి, "ఇది వజ్రపాషాణం. దీన్ని చెక్కడానికి మామూలు ఉలి అసలు పనికిరాదు. అందుకు ప్రత్యేకమైన వజ్రపు ఉలులుండాలి. దేవతలో, యక్షులో వచ్చి చెక్కవలసిందే కాని, మానవమాత్రుల తరం కాదు!" అంటూ చెప్పారు.

ఆ సమయంలో దేవశిల్పి విశ్వకర్మ భార్య విష్ణు మానసపుత్రిక విశ్వకళ అలిగి పుట్టింటికి వెళ్ళి ఉన్నది. దాంతో విశ్వకర్మ మతిస్థిరం పోగొట్టుకున్నాడు. దానవశిల్పి మయుడు అతని అప్సర భార్య హేమ తిరిగి దేవలోకానికి వెళ్ళిపోగా, భరించరాని బెంగతో పిచ్చివాడై జాడలేకుండా ఎక్కడో తిరుగుతున్నాడు.



విశ్వకర్మనో, మయుణ్ణో పిలుద్దామన్నా వారి
స్థితి అంత అధ్వాన్నంగా ఉంది.

అగస్త్యుడికి మహాశిలను విఘ్నేశ్వర విగ్ర
హంగా రూపొందించడం సమస్యగా నిలిచి
పోయింది. నిద్రాహారాలు మాని అతడు
శిలకెదురుగా అలాగే దివారాత్రాలు కూర్చొని
విఘ్నేశ్వరుణ్ణే ధ్యానిస్తూ, "గణపతీ! నా కోరిక
కోరికగానే ఉంచేశావు, ఇక నీదే భారం!" అని
స్మరణ చేస్తూ దిక్కులు చూస్తూ నిరీక్షించ
సాగాడు.

ఒకనాటి సంధ్యాసమయంలో దోరపు
బొజ్జ ఊపుకుంటూ గుజ్జుగా ఉన్న ఒక బాల
ప్రాయంవాడు అటు వస్తున్నాడు. అతని
చేతిలో ఏదో ఉలిలాంటిది పిడితో ధగధగా
మెరుస్తున్నది. కండలు తేరి ఉన్నాడు, శిల్పి
లాగ కనిపించాడు.

అగస్త్యుడు ఆశగా అతని చేతనున్న దాన్ని
బాగా పరికించి చూడగా, అది ఏనుగుదంతం
కొనముక్క పిడిలో బిగించినట్టుగా తెలుసు
కుని ఆశ్చర్యపోయాడు.

ఆ తరుణశిల్పి, అగస్త్యుణ్ణి సమీపించి,
"ఏమిటో మహర్షులవారు మహాశిల ముందు
మంతనాలాడుతూ కూర్చున్నారు. ఏమైనా
పని దొరుకుతుందేమోనని ఇలా తిరుగు
తున్నాను!" అన్నాడు.

అతని మాటలు అమిత మధురంగా
అగస్త్యుడికి అనిర్వచనీయమైన పారవశ్యాన్ని
కలిగించాయి.

"చిరంజీవీ! ఈ మహాశిలను గణపతి
దేవుడి విగ్రహంగా చూడాలని ఎన్నో దినాలుగా
ఉవ్విళ్ళూరుతున్నాను," అంటూ తన దగ్గ
రున్న రేఖాచిత్రాన్ని ఆతృతగా శిల్పికి చూపించి,
"ఇంతకూ నువ్వెవరు? ఏం పని చేస్తావు?"
అని అడిగాడు.

"నేను చేసే పనుల్లో మొదటిది పుష్టిగా
తినడం, తర్వాత శిల్పం చెక్కటం. నన్ను బాల
శిల్పాచార్యుడు అని పిలుస్తూంటారు!" అని
బాలశిల్పి చెప్పాడు.

అగస్త్యుడికి అతడి మాటలతీరు మేను
పులకరించే నవ్వు పుట్టించాయి. ఆయన
అతణ్ణి సందేహంగా చూస్తూ, "మహాశిలను
మహాశిల్పంగా రూపొందించే మహాశిల్పి కోసం
ఇక్కడ పడిగాపులు పడిఉన్నాను. నువ్వు
శిల్పినంటున్నావ్ గాని, బాలశిల్పివి. అలాంట
ప్పుడు, మహాశిల్పాన్ని మలచగలవా అని
నిన్ను ఏమని అడగ్గలను!" అన్నాడు దీర్ఘంగా
నిట్టూరుస్తూ.

బాలశిల్పి నవ్వి, "బాలశిల్పినైనంతమాత్రాన
నా శిల్పం మహాశిల్పం కాదని అనుకోకు! మహా
అని అన్నంత మాత్రాన గొప్పేమీ కాదు. మన

ఉలికి సాధ్యంకానిదేదీ లేదు!" అంటూ ఉలిని తీసి చూపించాడు.

అది ధగధగా వజ్రంలాగా మెరుపులు విరజిమ్ముతున్నది.

అగస్త్యుడు చూస్తూండగా బాలశిల్పి దంతం ఉలిని మహాశిల మీదకి విసిరాడు. ఉలి మొన తాకిడితో పెద్ద మెరుపు, కాంతి, ఉరిమిన శబ్దమూ వెలువడ్డాయి. అక్కడ శిలకు ఒక రంధ్రం ఏర్పడింది.

"అది నాభిస్థానము. మూర్తి శిల్పానికి నాభిస్థానము చాలాముఖ్యమైనది; అందునా లంబోదరుడి నాభి! లంబోదరంతో శిల్పం ప్రారంభమవుతున్నదన్న మాట!" అని బాల శిల్పి చెప్తూంటే, రాతి నుండి 'లంబోదర లక్ష్మి కరా...' అంటూ మాళవరాగంలో సన్నగా పాట అగస్త్యుడికి వినిపించింది.

"ఇది అయస్కాంత రాయి! చెక్కుతున్నప్పుడు ప్రచండమైన విద్యుత్తు వెలువడుతుంది. గనక శిల్పం చెక్కడం పూర్తయ్యేవరకూ, ఈ చుట్టుపక్కల పిట్ట మనిషి ఉండకూడదు. గొప్ప ధ్వనులు కూడా వినిపిస్తాయి. నగరవాసులు భయపడి కంగారుపడనవసరం లేదు. ఓ మహర్షీ, ఇకనీవు వెళ్ళవచ్చు. వెళ్ళి నిశ్చింతగా నిద్ర తీయి. తెల్లవారుఝాముకి శిల్పం పూర్త వుతుంది!" అని చెప్పాడు బాలశిల్పి.

అగస్త్యుడు ఆశ్చర్యపడ్డాడేగాని, అంతకు మించి మరేమీ అతనికి తోచలేదు. అతని బుద్ధి ఏదో నిద్రలో పడ్డట్టుగా ఉంది! కొంచెం తేరుకొని అగస్త్యుడు రేఖాచిత్ర పటాన్ని తీసి బాలశిల్పికి ఇవ్వబోతుంటే, "ఇదివరకే చూపించావుగా, ఒక్కసారి చూస్తే చాలు. పదేపదే చూసుకుంటూ చెక్కేరకం మహాశిల్పిని కాను, శిల్పం



ఒక ఆటలాగ చెక్కుకొనే కేవలం బాలశిల్పిని! అంతా అయ్యాక అంత అద్భుతంగా చిత్రం గీచినవారిని వచ్చి చూసుకోమను, సరిగ్గా ఉందో లేదో! చిత్రానికి ఎంత ఇచ్చావో ఏమో గాని, నాకేమాత్రం ప్రతిఫలం ముట్టజెపుతావో చూడాలి!" అని బాలశిల్పి అన్నాడు.

చివరి మాటలు అగస్త్యుడికి దిగులు పుట్టించాయి.

తన భార్య లోపాముద్ర కోరికమేరకు తీసి ఉంచిన ధనం తప్పితే తన అధీనంలో ఇంకేమీ లేదు. అంతా పంచిపెట్టేశాడు. శిల్పికి పారి తోషికంగా ఉన్న ఆ కొద్దిపాటి ధనమూ ఇచ్చి వేయక తప్పదు. లోపాముద్రకు ఏమని నచ్చ చెప్పడం? ఎలా అనడం? అలా అనుకుంటూ అగస్త్యుడు తిన్నగా ఇంటికి వెళ్ళాడు. అప్పుడు లోపాముద్ర ముఖం తేజోవంతంగా దీపం లాగ వెలిగిపోతున్నది. ఏమిటి సంగతి? అన్నట్లు భార్యవంక చూశాడు.



లోపాముద్ర పొంగిపొర్లే ఆనందంతో, "అగస్త్యులవారు నన్ను మన్నించాలి! ఋషి పత్ని ఋషిపత్నిలాగే ఉండాలనీ, అదే ధర్మ మనీ నాకు తొలుత నుండీ తెలిసినదే. నగలు, మంచి బట్టలు కావాలని, ధనం సేకరించుకు రమ్మని నేను ఎందుకన్నానో, నాకే ఆశ్చర్యంగా ఉంది ఇప్పుడు. ఏదో ఒక మహత్కార్యం నెర వేరడానికి అనిర్వచనీయమైన ఏదో శక్తి నా నోట ఆ మాటలు పలికించినట్లు తోస్తున్నది. నాకు ఏ ఆభరణాలూ వద్దు. ఏ పట్టుచీరలూ వద్దు. ఏ ధనసేకరణా వద్దు! నాలో అప్పుడు తాత్కాలికంగా ప్రవేశించిన అజ్ఞానం ఇప్పు డిప్పుడే తొలగిపోయింది!" అని అన్నది.

ఆమె మాటలకు అగస్త్యుడు లోలోపల సంతసించాడు.

"శిల్పి కుదిరాడు. శిల్పం తయారౌతు న్నట్లే. తెల్లవారేసరికి పూర్తి అవుతుందట!" అన్నాడు ఋషి.

"ఏమిటేమిటీ! తెల్లారేసరికి ఆ మహాశిల, శిల్పం అవుతుందా? ఆ శిల్పి మానవుడా, దేవుడా?" అన్నది లోపాముద్ర

"మానవమాత్రుడే, బాలుడు కూడా. పని పూర్తిచేశాక ప్రతిఫలం ఎలా ఇవ్వాలో, ఎంతి వ్వాలో ఏమీ తోచకుండా ఉంది," అన్నాడు అగస్త్యుడు.

"నా నిమిత్తంగా తీసి ఉంచిన ధనం ఉందిగా, అది చాలదా?" అన్నది లోపాముద్ర.

"సరే, తెల్లవారాక ఏదో ఒకలాగ సరిపెట్ట వచ్చు," అన్నాడు అగస్త్యుడు.

"అన్నట్టు, రేపు భాద్రపద శుద్ధచతుర్థి, వినాయకచవితి రోజు! శిల్పం ధ్యాసలో పడి మీరు నెలలు, తిథులు మరిచినట్లున్నారు," అన్నది లోపాముద్ర.

"ఏమిటీ! రేపు వినాయకచవితి, విఘ్నే శ్వర శిల్పం తయారవడం! చిత్రంగా ఉందే!" అంటూ అగస్త్యుడు ఆశ్చర్యపడుతూంటే, లోపాముద్ర, "ఆ శిల్పి బాలుడూ కాడు, మానవమాత్రుడూ కాడు!" అన్నది.

భార్య మాటల్లో ఏదో అద్భుత సత్యం ఉందనిపించింది, అగస్త్యుడికి. చాలా రాత్ర యింది, నిద్ర పట్టలేదు, కుతూహలం పెరి గింది, ఏం జరుగుతున్నదో చూడాలని అగ స్త్యుడు బయలుదేరాడు.

అగస్త్యుడు మహాశిల సమీపాన్ని చేరేసరికి కనిపించిన దృశ్యానికి అతని ఒళ్ళు జలదరిం చింది. అలాగే అక్కడ చతికిలబడిపోయాడు. కొన్ని వందల ఉలులు శిల్పాన్ని వాటంతట అవే చెక్కుతున్నవి. రంగు రంగుల విద్యుత్కాం తులు మిరుమిట్లు గొల్పుతున్నవి. ఖణఖణ ధ్వనులతో హోరుమంటూ శబ్దం వెలువడు

తున్నది. ఉలులన్నీ ఏనుగుదంతం కొనముక్క ల్లాగ వజ్రాల్లా మెరిసిపోతున్నవి. అది స్వప్నమో నిజమో తెలియని విభ్రాంతిలో మైకం కమ్మి అగస్త్యుడు అలాగే సొమ్మసిల్లి నిద్రలో పడి పోయాడు.

అలా నిద్రపోయిన ఋషి కళ్ళు తెరిచే సరికి ఎదురుగా తట్టి లేపుతున్న బాలశిల్పి కనిపించాడు. తూర్పు కొద్దికొద్దిగా తెల్లనవు తున్నది.

"ఏమిటి, మహర్షీ! ఇక్కడ ఇలా నిద్రిస్తూ కలగంటున్నావు? యోగవిద్యాపారంగతుడ వైన నీకు ఈ కలల నిద్ర ఏమిటి! శిల్పం పూర్త యింది. చిత్రం గీచినవారిని వచ్చి చూసుకో మను; చిత్రించినదంతా సరిగ్గా శిల్పరూపం పొందిందో లేదో!" అని చిన్నగా నవ్వుతూ బాలశిల్పి అంటూండగా, పళ్ళెరం నిండా కుడుములూ, జలమూ, పూలూ పట్టుకొని లోపాముద్ర అక్కడికి వచ్చింది.

అగస్త్యుడు సంభ్రమాశ్చర్యాలతో స్ఫటి కంలాగ మెరిసిపోతూన్న విఘ్నేశ్వర మహా శిల్పాన్ని చూస్తూండగా, బాలశిల్పి అతనితో, "నాకు ప్రతిఫలం ఏమిస్తావో ఇవ్వు మరి," అన్నాడు.

అగస్త్యుడు మాట తడబడుతూ, "మహా శిల్పీ! నీకు ఏమిచ్చినా చాలదు. అయినా చంద్రుడికోనూలుపోగన్నట్లు కొద్దిపాటి ధనం తీసి ఉంచాను. కొంచెం ఆగు. ఇప్పుడే వెళ్ళి తెస్తాను!" అన్నాడు.

బాలశిల్పి, "సరే, ఇంతకూ రేఖాచిత్ర రచన చేసినందుకు ఏమిచ్చావో అది చెప్పు ముందు? శిల్పం చెక్కడం శ్రమ మాత్రమేగాని అసలు గొప్పతనమంతా శిల్పాకృతికి మూలమైన



అత్యద్భుత రేఖాచిత్రానిదే. చిత్రణ ఊహా సంపన్నమైన మేధస్సుతో కూడిన అద్భుత కళ!'' అన్నాడు.

''అయ్యా, బాలశిల్పాచార్యా! చిత్రించిన వారికి వేరే ఏమీ ఇవ్వనవసరం లేదు. ఆ చిత్రం తయారుచేసినది నా భార్యే!'' అంటూ లోపా ముద్రను చూపిస్తున్నట్లుగా ఆమె వంక చూశాడు అగస్త్యుడు.

లోపాముద్ర ఏదో తన్మయావస్థలో మునిగి ఉన్నది.

''ఏమిమాట మహర్షీ! నేనే అయితే ఒక మహానగరాన్ని నిర్మించడానికి సరిపడే ధనాన్ని చిత్రణకు ఇచ్చి ఉందును, అంత గొప్ప రేఖా చిత్రమది! ఆ ధనం ఆయమ్మకే చెందు తుంది!'' అన్నాడు బాలశిల్పి.


అగస్త్యుడు, ''అసలు ఆ ధనాన్ని కొన్నాళ్ళ క్రితం ఆమెకోసమనే తీసి ఉంచాను!'' అని నోరుజారి అన్నాడు.

బాలశిల్పి ఆశ్చర్యంగా, ''ఏమిటీ! ఇంతకూ అది స్త్రీధనమన్నమాట! చెప్పావుగనక సరి పోయింది. నువ్విచ్చినా, నేను పుచ్చుకున్నా ఎంత అన్యాయం మూటగట్టుకొనేవారమో కదా! అందులోది చిల్లిగవ్వకూడ నాకు అక్కర లేదు,'' అంటూ లోపాముద్ర వంక చూసి, ''అమ్మా, నీ చేత్తో ఒక్క బిళ్ళకుడుము నాకు పెట్టు. నాకదే చాలు! చెక్కిందానికి బొక్కిందే కూలి అని బ్రహ్మ శిల్పుల నుదుట ఎప్పుడో రాసిపెట్టేశాడు!'' అని అన్నాడు.

ఆ మాటలు వినడంతోనే లోపాముద్ర కుడుముల పళ్ళెరాన్ని అతని ముందు పెట్టి, సాష్టాంగపడి బాలశిల్పి పాదాలు పట్టుకొని, ''విఘ్నేశా! నీ అనుగ్రహంతో, మా జన్మలు తరించాయి!'' అన్నది.

బాలశిల్పి అదృశ్యమయ్యాడు.

అగస్త్యుణ్ణి ఆవరించిన మాయ విడిపో యింది. విఘ్నేశ్వర మహాశిల్పం ముందు ప్రణమిల్లి, ''విఘ్నేశ్వరా! నేనెంతో గొప్ప యోగబలం గలవాడిననీ, తపశ్శాలిననీ గర్వ పడుతూండేవాడిని. కాని, నీ ముందు వట్టి అజ్ఞానినైపోయాను. ఎంతటివాడైనా, నీ మాయకు అతీతుడు కాడు!'' అంటూ నమ స్కారాలు చేస్తూ లెంపలేసుకుంటూంటే, శిల్పంలోని దేవతావిగ్రహాలన్నీ పాడుతూ న్నట్లుగా, 'వాతాపిగణపతి భజేహం!...' అనే కీర్తన హంసధ్వని రాగంలో మారుమ్రోగుతూ వినిపించింది.





రాగికాసులవాడు

వామనాపురం అనే ఊళ్ళో వుండే పేరయ్యకు ఆశ ఎక్కువ, తృప్తి తక్కువ. ఉన్న ఊళ్ళో నోట్లోకి నాలుగువేళ్ళు పోతున్నా, అది చాలదనిపించి ఇంకా సంపాదించడం కోసం పట్నం బయల్దేరాడు. తనకు తోడుగా రమ్మని, పొరుగింటివాడైన వీరయ్యను బ్రతిమాలాడు.

వీరయ్యకు ఆశ తక్కువ, తృప్తి ఎక్కువ. ఉన్నదాంట్లో హాయిగా అక్కడే బ్రతుకుదామని ఉన్నప్పటికీ, పేరయ్య బ్రతిమాలుతుంటే కాదనలేక సరేనని తనూ బయల్దేరాడు.

ఇద్దరూ కాలినడకన కొంతదూరం వెళ్ళే సరికి, దారి పక్కన స్పృహతప్పి పడివున్న బైరాగి ఒకడు కనిపించాడు. పేరయ్య అయితే, "దారినపోయే తద్దినం మనకెందుకూ, మన దారిన మనం పోదాం," అన్నాడు కానీ వీరయ్య ఒప్పుకోలేదు. అతడు కొస్త దూరంలో వున్న కొలనువద్దకు వెళ్ళి, దోసిలితో పట్టి నీళ్ళు తెచ్చి బైరాగి ముఖం మీద చల్లాడు. బైరాగి లేచి కూర్చుని, "మీరు నాకు చాలా సాయం చేశారు. మీకేదైనా ప్రత్యుపకారం చేయాలని వుంది," అన్నాడు.

"నువ్వే దారిపక్కన దిక్కులేకుండా పడి వున్నావు. బైరాగివి. నీవు మాకు చేయగల సాయమేముంటుంది?" అన్నాడు పేరయ్య వెటకారంగా.

"నా దగ్గర మహిమగల భరిణలు రెండున్నాయి. వాటిలో ఒకటి రోజుకొక బంగారు కాసునిస్తుంది. ఇంకొకటి రోజుకొక రాగికాసునిస్తుంది. వీటిని నేను ఉపయోగించుకోరాదని నియమం. అర్హులకోసం అన్వేషిస్తూ, ఈ రోజున ఇలా దారిపక్కన స్పృహ తప్పి పడి వున్నట్టు నటించాను. ఎందరో నన్ను దాటివెళ్ళారు కానీ మీరు మాత్రం నాకు సాయపడ్డారు. మీలో నాకెవరు ఎక్కువగా సాయపడ్డారో, వారు

జొన్నలగడ్డ రామలక్ష్మి

ముందుగా తమకు కావలసిన భరిణను ఎన్ను కోండి. అయితే ఒక విషయం గుర్తుంచుకోండి. మీకు మీ సాయానికి ప్రతిఫలమే లభిస్తుంది. అంతకంటే ఎక్కువ రాదు,'' అన్నాడు బైరాగి.

బంగారుకాసుల భరిణ వీరయ్య దక్కిం చుకుంటాడని పేరయ్య భయపడ్డాడు. కానీ వీరయ్య మాత్రం, ''మానవధర్మంగా నిన్నా దుకున్నాం కానీ ప్రతిఫలాన్నాశించి కాదు. అయినప్పటికీ నువ్విస్తానన్నప్పుడు వద్దన డమూ మర్యాద కాదు. మేమీరోజున ఈ దారిలో ప్రయాణం చెయ్యడానికి కారణం పేరయ్య. ముందుగా పేరయ్యే తనక్కావల సినభరిణను ఎంచుకుంటాడు,'' అన్నాడు.

అందుకు పేరయ్య ఎంతో సంతోషించి, వెంటనే రోజుకొక బంగారుకాసునిచ్చే భరి ణను ఎంచుకున్నాడు. బైరాగి, వీరయ్యకు రాగి కాసులనిచ్చే భరిణనందజేశాక, పేరయ్యతో, ''ప్రయాణానికి తోడుగా వీరయ్యవంటి సత్పు రుషుణ్ణి ఎంచుకోవడంవల్ల, నీకీ అదృష్టం లభిం చింది. సత్పురుష సాంగత్యాన్ని వీడకుండా ఎల్లకాలం మంచి పనులే చేస్తూ, నీ అదృష్టానికి మెరుగులు దిద్దుకో,'' అని సలహా ఇచ్చాడు.

పేరయ్య, వీరయ్య తమ ప్రయాణాన్ని కొనసాగించారు. అప్పటికి పేరయ్యవద్ద భరిణ ఇచ్చిన బంగారుకాసు ఒకటి వున్నది. వీరయ్య వద్ద రాగికాసు వున్నది. వాళ్ళిద్దరూ రెండు రోజులు ప్రయాణం చేసి పట్నం చేరుకున్నాక పేరయ్య, వీరయ్యతో, ''ఇక మనం విడిపోక తప్పదు. నా వద్ద బంగారు కాసులుంటాయి కాబట్టి, రక్షణకు మంచి ఇల్లు, కాపలా కావాలి. నీవు రాగికాసులవాడివి కాబట్టి, రాత్రిపూట బాట పక్కన పడుకున్నా ప్రమాదముండదు.



నేను కోరుకున్న జీవితం నేను జీవిస్తాను; నువ్వు కోరుకున్న జీవితం నువ్వు జీవించు,'' అన్నాడు.

వాళ్ళిద్దరూ ఆ విధంగా విడిపోయారు. అక్కడే మూడు సంవత్సరాలు గడిచాయి. అప్పటికి పేరయ్య చక్కని మేడ కట్టుకుని వైభవంగా జీవిస్తున్నాడు. వీరయ్య మాత్రం కష్టపడి పని చేసుకుని పొట్టపోషించుకుంటూ రోజులు వెళ్ళబుచ్చుతున్నాడు. భరిణ ఇస్తున్న రాగికాసులను భద్రంగా దాచుకునేవాడు వీరయ్య. వాటిని మూటగా కట్టి రొంటిన దోపుకునేవాడు. సాటి మనిషికి సాయపడడం వల్ల కలిగినప్రయోజనం, తానెన్నడూ మరవ కూడదని అనుకునేవాడు.

వీరయ్య రొంటిన వుండే మూట చాలా మందిని ఆకర్షించింది. ఒకసారి దొంగ ఒకడు ఆ మూటను కాజేసి, అందులో రాగికాసులు మాత్రం వుండడం చూసి ఆశ్చర్యపడ్డాడు. ఆ రాగికాసులకు ఒకవైపు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల బొమ్మలూ, మరొకవైపున సరస్వతి, లక్ష్మి, పార్వతుల బొమ్మలూ వుండడం చూసి, అవి మంత్రించినవేమో అని భయపడి, దొంగ వాటిని వీరయ్యకు తిరిగి ఇచ్చేసి, తన తప్పు కాయమన్నాడు.

వీరయ్య వాడితో, ''దేవుడికి భయపడి దొంగిలించిన సొమ్ము తిరిగి ఇచ్చావు. ప్రతి మనిషిలోనూ దేవుడున్నాడు. ఆ దేవుడికి కూడా భయపడు. దొంగతనాలు మాని కాయకష్టం చేసుకుని బ్రతుకు,'' అన్నాడు.

ఆ రోజునుంచీ దొంగలో మార్పువచ్చింది. అందుకు తన మాటలు కారణం కాదనీ, రాగికాసుల మహిమవల్లనే దొంగ మారిపోయాడనీ వీరయ్య అందరికీ చెప్పాడు.



వీరయ్యవద్ద వున్న రాగికాసులకు మహిమ వున్నదని పేరు వచ్చింది. ఎందరో అతడి దగ్గరకు వచ్చి తమ కష్టాలు చెప్పుకుని, అతడి రొంటిన వున్న రాగికాసుల మూటను భక్తితో తాకివెళుతూండేవారు. ఆ విధంగా వారికి కోరుకున్నవి జరుగుతున్నాయని చాలామంది అన్నారు. క్రమంగా వీరయ్యవద్ద వున్న రాగికాసుల మీద అక్కడి వారికి ఇంకా ఇంకా నమ్మకం పెరిగిపోయింది. చివరకు జబ్బులతో బాధపడుతున్నవారు కూడా వీరయ్య వద్దకు వచ్చి, రాగికాసుల మూటను తాకి వెళ్ళి ఎంతో ప్రయోజనం పొందసాగారు. వీరయ్యకు రాగికాసులవాడు అన్న పేరు స్థిరపడింది.

వీరయ్యకు కష్టపడి పని చేసుకుని బ్రతకాలని వుంది. కానీ తన రాగికాసులకు వస్తున్న కీర్తిప్రతిష్ఠల వల్ల, అతడికి పనిచేయడానికి



సమయం దొరకడం లేదు. పైగా ఎందరో కానుకలిస్తామంటూ వస్తున్నారు. వీరయ్య ఆలనాపాలనా చూసుకునేందుకు చాలా మంది భక్తులు ముందుకు వచ్చారు. వాళ్ళల్లో భాగ్యవంతులు కూడా కొందరున్నారు.

ఇదంతా పేరయ్య గమనిస్తూనే వున్నాడు. బంగారుకాసులతో తను తెచ్చుకోలేకపోయిన పేరును, రాగికాసులవాడు సాధించడం చూసి అసూయపడి, ఒకరోజున అతడు వీరయ్యను కలుసుకుని, "నీ రాగికాసులకు మహిమ వున్నదో లేదో తెలియదు కానీ, వున్నదని జనం నమ్ముతున్నారు! అడక్కుండానే నీకు కానుక లిస్తున్నారు. ఆకాశానికెత్తుతున్నారు. ఎప్పుడైనా రాగికాసులకు మహిమ లేదని తేలిందా – ఈ జనమే నిన్ను పాతాళానికి తొక్కేస్తారు. నువ్వీ రాగికాసుల గురించి తెలియని దూరప్రాంతాలకు వెళ్ళిపోవడం నీకు క్షేమమని నాకనిపిస్తున్నది," అన్నాడు.

వీరయ్య ఈ సలహాకు ఎంతో సంతోషించి, "జనం నన్ను పాతాళానికి తొక్కేస్తారని భయం లేదు కానీ, నాకు ఎక్కడైనా కష్టపడి పనిచేసుకుని బ్రతకాలని వుంది. అందుకు వీలుగా వున్న కొత్తచోటుకు వెళతాను," అని, ఆ రాత్రికి రాత్రే పట్నం విడిచి బయలుదేరాడు.

వీరయ్య వుంటున్నదేశపు రాజు అగ్నిసేనుడు. ఆయన భార్య జ్వాలాముఖికి కొంత కాలంగా అంతుచిక్కని జబ్బుచేసి మంచం పట్టింది. ఆస్థానవైద్యులు ఎంత ప్రయత్నించి ఎన్నిరకాల మందులు వాడినా, ఆమె వ్యాధి తిరుగుముఖం పట్టలేదు.

ఈ సంగతి విన్న బైరాగి, రాజును కలుసుకుని, "రాజా! నీ భార్యను పట్టి పీడిస్తున్న వ్యాధిగురించి విన్నాను. ఆ వ్యాధి నయమయ్యే మార్గం చెబుతాను విను. త్రిమూర్తులూ వారి భార్యలూ ముద్రించబడిన వెయ్యి రాగి నాణాలను ఒక గంగాళంలో వుంచి, ఆ గంగాళంలో

నీరుపోసి, ఆ నీటితో మహారాణిని స్నానం చేయిస్తే, ఆమెకు స్వస్థత చేకూరుతుంది. ఆ నాణాలుగల వీరయ్య అనే సత్పురుషుడు రేపే ఇటు వస్తున్నాడు," అని చెప్పి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

మార్గమధ్యంలో బైరాగి కనిపించగానే, వీరయ్య తాను బయలుదేరిన ఉద్దేశం చెప్పాడు. బైరాగి అతనికి మహారాణి అనారోగ్యం గురించి చెప్పి, అక్కడికి వెళ్ళమన్నాడు.

వీరయ్య రాజధానికి వెళ్ళి రాజును దర్శించాడు. మహారాణి వ్యాధి నయం చేయడానికి బైరాగి చెప్పినట్టే చేసి, తరవాత చిన్న కుంపటి రగిలించమని తనవద్దవున్న నాణేలను భరిణతో సహా అందులో పడవేశాడు. మహారాణి క్షణాలలో ఆ వ్యాధి నుంచి విముక్తురాలయింది. రాజు పరమానందభరితుడై, వీరయ్యను ఏం కావాలో కోరుకోమన్నాడు.

అందుకు వీరయ్య, "మహారాజా! నాకు కష్టించి సంపాదించిన దానితో తృప్తిగా కాలం గడపాలని తప్ప, మరేకోరికా లేదు. కానీ నా దగ్గర ఆ రాగికాసుల భరిణ ఉన్న కారణంగా అలాంటి అవకాశం లభించింది కాదు. అందుకే ఆ భరిణను కూడా నిప్పుల్లో పడవేశాను," అన్నాడు.

ఆ జవాబు వింటూనే రాజు ఎంతో గౌరవ పూర్వకంగా వీరయ్య రెండు చేతులూ పట్టుకుని, నీలాంటి పరోపకారీ, సత్పురుషుడూ ఏ పట్టణానికైనా అధికారిగా ఉండడం ఆ ప్రజల భాగ్యం అనుకుంటున్నాను. నీకు నువ్వున్న పట్టణ అధికారి పదవిని ఇస్తున్నాను. కాదనకు," అన్నాడు.

ఆ విధంగా వీరయ్య తనను రాగికాసుల వాడిగా గుర్తించిన పట్టణానికే అధికారి అయ్యాడు. తనకింత అదృష్టం కలగడానికి పేరయ్యే కారణమని భావించిన వీరయ్య, స్వయంగా వెళ్ళి అతనికి కృతజ్ఞతలు చెప్పాడు. అప్పుడు పేరయ్య, "నేనే నీకు కృతజ్ఞతలు చెప్పాలి. నాకే అదృష్టం పట్టినా అది నీవల్ల. నీకే అదృష్టం పట్టినా అది నీ మంచితనంవల్ల. డబ్బుతో అన్నీ సాధించవచ్చనుకున్నాను. అది సరికాదు. మంచితనం, పరోపకారబుద్ధితోనే అది సాధ్యం అని నిరూపించి నువ్వు నా కళ్ళు తెరిపించావు. ఈ రోజునుంచి నేనూ నీలాగ ఉండడానికి ప్రయత్నిస్తాను," అన్నాడు.





కోటీశ్వరుడు

కంచిలో ఒక వ్యాపారి ఉండేవాడు. అతను వర్తకం చేసి అంతులేని డబ్బు సంపాదించి, కోట్లు గడించి, నవకుబేరుడనే పేరు పొందాడు. అతనికి అనేకమంది కొడుకులూ, కూతుళ్ళూ కలిగారు. అతను వారందరికీ పెళ్ళిళ్ళు చేసి, అల్లుళ్ళను కూడా తనవద్దనే ఉంచుకుని, వాళ్ళకు కూడా పనులు కల్పించి, తన వర్తక వ్యాపారాలను ఇంకా పెంచుకున్నాడు. కాలక్రమాన అతని బంధుకోటి పెరిగి, అతని ఇల్లు ఒక దివాణంగా మారిపోయింది. బంధువుల మధ్య అతను అత్యంత వైభవంతో జీవిస్తూ రాజయోగంగా అనుభవించాడు.

అయితే నవకుబేరుడు తన ఇల్లు దాటితే పరమలోభి. అతను దానధర్మాల కిందగాని, తీర్థయాత్రలకనిగాని, దేవుడి పేరు చెప్పిగాని ఏనాడూ చిల్లిగవ్వ ఖర్చుపెట్టి ఎరగడు.

ఇలా ఉండగా ఒకనాడు నవకుబేరుడి ఇంటి ముందు ఒక బైరాగి వచ్చి నిలబడి, భోజనం పెట్టించమన్నాడు. "పోరా, దొంగవెధవా! నువ్వెక్కణ్ణించి ఊడిపడ్డావు!" అని నవకుబేరుడు చీదరించుకున్నాడు.

"నేను దొంగనైతే హాయిగా ఆ పనే చేద్దును కదా? నాకు బిచ్చమెత్తుకునే కర్మేమిటి?" అన్నాడు బైరాగి.

ఇద్దరికీ కొంచెంసేపు వాదన జరిగిన మీదట, ఆ బైరాగివాడు తన కాలం వృథా చేస్తున్నాడని కోపం వచ్చి, నవకుబేరుడు అతన్ని తన నౌకర్లచేత బయటికి గెంటించాడు. బయటికి గెంటినా ఆ బైరాగి, స్వయంపాకం ఇస్తేనే గాని అక్కడినుంచి వెళ్ళనని భీష్మించుకుని, సాయంకాలం దాకా ఇంటికెదురుగా అలాగే కూర్చున్నాడు.

"నువ్విక్కడే చచ్చినప్పటికీ నేను స్వయంపాకం ఇవ్వను. ఎంతకాలం కూర్చుంటావో కూర్చో," అన్నాడు నవకుబేరుడు.

ఆ బైరాగి మూడు పగళ్ళూ, మూడు రాత్రులూ వీధివాకిలికెదురుగా అలాగే కదలా మెదలక కూర్చున్నాడు. ఆ బైరాగి శపిస్తాడేమోనని అప్తులు నవకుబేరుడితో అన్నారు. కాని అతను భయపడలేదు; వీధి తలుపు మూయించి మరొకదారిన రాకపోకలు ఏర్పాటు చేసుకున్నాడు.

కొన్ని రోజుల అవతల చూస్తే బైరాగి ఎటో వెళ్ళిపోయాడు. తానొక ఘన విజయం సాధించినట్టు నవకుబేరుడు సంతోషించాడు. కాని వీధి వాకిలి తెరిచిన మర్నాడే మళ్ళీ బైరాగి ప్రత్యక్షమయ్యాడు.



"బైరాగి నన్ను శనిలాగా పట్టాడే! మళ్ళీ ఎందుకు వచ్చాడో కనుక్కురా," అని నవ కుబేరుడొక మనిషిని పంపాడు.

"నేను నిన్నేమీ యాచించటానికి రాలేదు. నీతో కొంచెం మాట్లాడాలి," అని బైరాగి నవ కుబేరుడికి కబురు చేశాడు.

ఆరు నెలలదాకా తనకు తీరదని నవ కుబేరుడు జవాబు పంపాడు. బైరాగి వెళ్ళి పోయి సరిగ్గా ఆరునెలలకు మళ్ళీ వచ్చాడు. నవకుబేరుడు మరికొన్ని వాయిదాలు వేశాడు. బైరాగి ఎంతో ఓపికగా వాయిదానాటికి వస్తూ వచ్చాడు. ఇలా ఏడాది గడిచింది. ఆ బైరాగి చెప్పేది తాను వినక తప్పదనుకుని చివరకు నవకుబేరుడు అతన్ని పిలిపించాడు.

"ఏడాది నుంచి చూస్తున్నాను, నువ్వు మాయచేత కప్పబడి, ఈ భార్యాపుత్రులనూ బంధువులనూ నమ్ముకుని గుడ్డివాడివైపో యావు. కళ్ళు తెరిచి నిజం తెలుసుకో!" అన్నాడు బైరాగి.

"అయినా వీళ్ళందరినీ వదులుకోమని చెప్పటానికేనా ఇంతకాలమూ నా చుట్టూ తిర్గిగావు?" అని విసుగ్గా నవకుబేరుడు అడిగాడు.

"వీళ్ళలో నీకు నిజంగా అయినవారు ఒక్కరూ లేరు. నువ్వు సంపాదించి పెట్టు తున్నంత కాలమూ వీళ్ళు నీకు బ్రహ్మరథం పడతారు. ఆ తరవాత నిన్ను జీవచ్ఛవంగా చూస్తారు. కావలిస్తే ఈ మాట రుజువు చేస్తాను," అన్నాడు బైరాగి.

అందుకు ఉత్సాహంకొద్దీ వ్యాపారికూడా ఒప్పుకున్నాక, బైరాగి ఒక ఉపాయం చెప్పి వెళ్ళిపోయాడు.

తరవాత కొద్దిరోజులకు ఒకనాటి రాత్రి నవకుబేరుడు తనకేదో రోగం సంప్రాప్తమైనట్టు నటించాడు. ఆయన తన భార్యతో, "నాకు చావు దగ్గిరపడింది. ఇన్నాళ్ళు బతికానుగాని ఒక్క పుణ్యకార్యం చెయ్యటానికి కూడా నాకు వ్యవధి చిక్కలేదు. ఈ చావు ఇంకొక్క ఏడాది ఆగి వస్తే ఎంతో బాగుండేది," అంటూ ఉన్న పాళంగా బిర్రబిగుసుకుపోయాడు.

నవకుబేరుడి భార్య కంగారుపడి వైద్యుణ్ణి పిలిపించింది. వైద్యుడు వచ్చి పరీక్షచేసి, రోగం అంతుచిక్కక, తాను చేసేదేమీ లేదని చెప్పి వెళ్ళిపోయాడు. నవకుబేరుడు బైరాగి చెప్పిన

విధంగా ఊపిరి బిగబట్టి ప్రాణంపోయినట్టు నటించాడు.

అతని మీదపడి తింటున్నవారు దాదాపు రెండువందల మంది ఉన్నారు. వాళ్ళంతా నవకుబేరుడి చుట్టూచేరి శోకాలు పెట్టసాగారు. కొందరు శ్మశాన వైరాగ్యం చెప్పి, ఎంతవారికీ చావు తప్పదన్నారు.

సరిగ్గా అదేసమయానికి బైరాగి ఒక లోటాతో పాలు తీసుకుని అక్కడికి వచ్చి, అందరినీ ఊరుకోమని సైగచేసి, "ఈ చచ్చిపోయిన మనిషిని బతికించుకోవాలని మీలో ఎవరికైనా కోరిక ఉన్నట్టయితే చెప్పండి, ఇదుగో సిద్ధౌషధం!" అన్నాడు.

నవకుబేరుడి భార్యా మొదలైనవాళ్ళు ఆ బైరాగి కాళ్ళమీద పడి, "బాబూ, రక్షించండి, మీరేంకోరితే అది ఇస్తాం. ఆయనకాసిద్ధౌషధం ఇచ్చి బతికించండి," అని ఎంతగానో ప్రాథేయపడ్డారు.

దానికా బైరాగి, "వెర్రివాళ్ళలారా, ఎంత సిద్ధౌషధమైనా ఆయువు మూడినవారికి ఆయుర్దాయం ఇవ్వగలదా? ఈ ఔషధం మీలో ఎవరైనా తాగినట్టయితే వారు వెంటనే చచ్చిపోతారు. వారి ఆయుశ్శేషంతో ఈ చనిపోయిన మనిషి ఇక కొంతకాలం బతుకుతాడు. ఇతనికి తమ ఆయువునివ్వటానికి సిద్ధంగా ఉన్నవాళ్ళు ముందుకు వచ్చి ఈ ఔషధం తీసుకుని తాగెయ్యండి, అతను బతుకుతాడు," అన్నాడు.


ఎవరూ పలకలేదు. కొంచెంసేపు చూసి బైరాగి, "ఎవరూ ఈ మనిషికోసం చావరా?" అని అడిగాడు.

ఎవరినుంచీ జవాబు రాలేదు.

"అయ్యో, ఈ మనిషి తన జీవితమంతా వీళ్ళందరినీ సుఖపెట్టటానికి ధారపోసి, పరలోకంలో సుఖపడటానికి ఒక్క పుణ్యకార్యమైనా చెయ్యకుండా చనిపోయాడే! ఒక్కరైనా అతని కోసం తమ ప్రాణాలనివ్వకుండా ఉన్నారే!" అన్నాడు బైరాగి.


"స్వామీ, కళ్ళు తెరుచుకున్నాయి!" అంటూ నవకుబేరుడు లేచి కూర్చున్నాడు. అతన్ని చూసి అందరూ నిర్ఘాంతపోయి, నిశ్చేష్టులయ్యారు.

ఆ తరవాత నవకుబేరుడు పనికిమాలిన తన బంధువులనందరినీ వెళ్ళగొట్టి, తనకు గల అంతులేని సంపదను దానధర్మాలకు వినియోగిస్తూ, వర్తకమంతా కొడుకుల పరం చేసి ప్రశాంతంగా ఎంతో పవిత్రమైన జీవితం గడిపాడు.






Do you want your children to sharpen their faculties by working on puzzles?
Come to Junior Chandamama for loads of puzzles and games.
Are you looking out for interesting new stories to be read out to the kiddies?
Pick up a copy of Junior Chandamama, and you'll find them.
Does your child have a taste for colouring and you want to develop the habit?
Junior Chandamama is what you must get for your child.
TREASURE-TROVE FOR TALENTED TOTS
Junior
CHANDAMAMA
Good habits begin when young. That's what you think, but don't know how to drill this into your child's mind.
Check out Junior Chandamama where values are taught subtly.
Want your kid to learn all about the culture and heritage of India?
Only Junior Chandamama can help you.
Junior
CHANDAMAMA
FIRST ISSUE TO HIT THE STANDS IN APRIL 2003!
PAGE AFTER PAGE WILL
KINDLE YOUR CHILD'S IMAGINATION
ISSUE AFTER ISSUE MONTH AFTER MONTH
Special introductory offer to child-subscribers!
Rs. 100 for 12 issues
(instead of Rs. 120)
Offer closes on June 30, 2003.


ఇదొక చందమామ కానుక
25
అజేయుడు గరుడుడు!
చిత్రాలు: మహేష్
తాంత్రికుడు నాగబంధు ప్రోద్బలంతో ఆదిత్యుణ్ణి పట్టి తెస్తానని బయలుదేరిన సేనాధిపతి నరేంద్రదేవుడు నదిలో పడవ గల్లంతు కావడంతో మొసళ్ళవాతబడి ఒక చెయ్యీ రెండు కాళ్ళూ పోగొట్టుకున్నాడు. ఆదిత్యుడు అనుచరులతో నాగబంధు గుహాలయాన్ని చుట్టుముట్టి, కాపలా భటులను బంధించాడు. అలికిడికి నిద్రలేచిన తాంత్రికుడు శిష్యులను పిలిచాడు. కాని ఒక్కడూ రాలేదు.
ఆదిత్యుడు గుహాలయం లోపలికి నాలుగడుగులు వేసేసరికి, రవీంద్రదేవుడూ, భూతవైద్యుడూ వెంటరాగా, తాంత్రికుడు గుహనుంచి వెలుపలికి వస్తూండడం కనిపించింది.
తాంత్రికుడు నన్నిప్పుడు చూడకూడదు!
ఆదిత్యుడు తాంత్రికుణ్ణి ఎదుర్కోవడానికి వ్యూహం ఆలోచించాడు.
రవీంద్రదేవుణ్ణి మాత్రం పట్టి బంధించండి. తాంత్రికుడి వ్యవహారం తరవాత చూద్దాం.
ఆశ్చర్యం! చుట్టుపక్కల ఒక్కడూ కనిపించడం లేదు!
బహుశా, వాళ్ళందరూ ఆదిత్యుణ్ణి చూడడానికి వెళ్ళి ఉంటారు!
చిత్తం, ప్రభూ! అలాగే చేస్తాం.
మైదానంలో అగ్నికుండం మండుతూన్న చోటుకేసి ఏదో వింత ప్రకాశం కదిలి వెళ్ళడం చూసి తాంత్రికుడు అమితాశ్చర్యం చెందాడు.
ఆదిత్యుడి సూచన ప్రకారం, కోయభటులు రవీంద్రదేవుణ్ణి పట్టి బంధించారు.
ఏమిటి? నన్ను అగ్నికుండం దగ్గరికి తీసుకు వెళ్ళండి!
విచిత్రమైన వింత ప్రకాశం! ఇది శుభశకునమే కదా?


తాంత్రికుడు మళ్ళీ శిష్యుల కోసం పిలిచాడు.
అందరూ మాయమై పోయారేమిటి ఒక్కసారిగా?
ఏమిటిది? సైనికులా? ఇక్కడికెందుకు వచ్చారు?
ఆదిత్యుడి అంగరక్షకులు చుట్టుముట్టడంతో, రవీంద్రదేవుడూ, భూతవైద్యుడూ భయభ్రాంతులయ్యారు.
నేనెవరో మీకు తెలుసా? వెళ్ళిపొండి ఇక్కణ్ణించి!
ఎవరు మీరు? మీకేం కావాలి?
మీరు మా వెంట రావాలి!



నాగబంధూ, ఆదిత్యుడూ మొట్టమొదటిసారిగా ఒకరి కొకరు ఎదురెదురుగా తారసపడ్డారు.
ఆదిత్యా, నువ్వా?
అవును, మీరు వెతుకుతూన్న ఆదిత్యుణ్ణి నేనే!
ఆఖరికి దొరికావు!
తాంత్రికుడు ఆశ్చర్యపడకుండా, ఆదిత్యుడి రాకకోసం ఎదురు చూస్తూన్నవాడిలా మాట్లాడాడు.
నేనుకూడా ఈరోజు కోసమే ఎదరు చూస్తున్నాను!
ఇది ఆరంభం మాత్రమే. హెచ్చరిస్తున్నాను. కాచుకో!
ఇప్పుడు ఏం చెయ్యాలి?
తాంత్రికుడు హఠాత్తుగా విచిత్రరూపం దాల్చాడు. జ్వాలలు చిమ్మే మూడుతలల సర్పంగా మారిపోయాడు.
ఆదిత్యా!
ఆదిత్యా!
ఆదిత్యా!
నీ అంతం సమీపించింది! ఆదిత్యా!


ఆదిత్యుడి తలపాగాలోని గరుడుడి ఈక, బ్రహ్మాండమైన డేగరూపం దాల్చింది.
అంగరక్షకులూ, కోయభటులూ భయభ్రాంతులై చూస్తూండగా, వింతకాంతులు వెదజల్లుతూ డేగ మూడు తలల సర్పం మీదికి వెళ్ళింది.
రెండింటికీ మధ్య కొంతసేపు తీవ్రయుద్ధం జరిగింది. ఆఖరికి ఛిన్నాభిన్నమై, తల వాల్చిన మూడు తలల నాగును, డేగ గోళ్ళతో పట్టుకుని రెక్కలల్లారుస్తూ ....
అలాగే పైకి లేచి ఆకాశానికి ఎగిరింది. గుహాలయం చుట్టూ ఒకసారి తిరిగి వచ్చి పామును మండుతూన్న అగ్నికుండంలో పడవేసింది.
(ఇంకావుంది)

వినోద సమయం

రంగులు వేయండి

మీ చేత రంగులు వేయించుకోవడానికి ఈ జంట మొసళ్ళు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాయి. అందుకోండి కలరింగ్ సెట్‌ను. చకచకా రంగులు వేయండి.




స్వస్థలానికి చేర్చండి

ఈ బొమ్మలో ఒక ప్రాణి తన సరైన స్థానాన్ని వదిలేసింది. దాని స్థలమేదో కనుగొని దాన్ని మళ్ళీ అక్కడికి చేర్చగలరా?

ద్రాక్షపళ్ళను లెక్కపెట్టండి

ఆహా! నోరూరించే ద్రాక్షపళ్ళు! ఆగండాగండి! వాటిని రుచి చూడాలంటే ముందు ఆ గుత్తిలో ఎన్నిపళ్ళున్నాయో లెక్కపెట్టాలిమరి!



మారిన స్థలాలు

అరరే... అవును... ఈ దృశ్యంలో కొన్ని ఉండవలసిన చోట్లలో లేవు. చిత్రకారుడు హడావుడి కారణంగా కొన్ని పొరబాట్లు చేశాడు. ఏవేవి ఎక్కడెక్కడ ఉండాలో సూచించి, చిత్రకారుడికి సాయపడగలరా?

(సమాధానాలు 66 పేజీలో)



ఫోటో వ్యాఖ్యల పోటీ

వ్యాఖ్యలు రాయండి!





ఈ ఫోటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డుపైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు జూన్ 2003 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ.100 బహుమానం.


ఫోటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ -600 097.


అభినందనలు

ఫిబ్రవరి 2003 సంచికలో బహుమతి పొందిన వ్యాఖ్యలు పంపినవారు:

కె. కృష్ణవేణి (టీచర్)
పి.ఎస్. మీనవోలు
ఎర్రుపాలెం (మండలం) ఖమ్మం జిల్లా
అం.ప్ర. -507 201.

ఫోటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫోటో: ఆడపిల్లగా అందం!
రెండవ ఫోటో: సాహసానికి సిద్ధం!!

వినోద సమయం సమాధానాలు (పేజీలు 64-65)

ద్రాక్షపళ్ళు : 19

మారినస్థలాలు : 1. బాతుపిల్లకు చెవులు 2. మొసలికి కొమ్ము 3. నదిలో డైసీ పూలు 4. నేలమీద చేప 5. గొంగళిపురుగుకు రెక్కలు

స్వస్థలానికి చేర్చండి: కుందేలు పక్కనే ఒక చేప ఉంది గమనించారా?

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 600 026 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor : Viswam


Scooby-Doo అండ్ యూ
ఇన్ ఆస్ట్రేలియా కాంటెస్ట్ !
తాగండి ఫ్రూటీ, ఇక పొందండి
Scooby-Doo స్టిక్కర్
2 టిక్కెట్లు ఉచితంగా!
ఇంకా ఎన్నో !!
5 అదృష్టవంతుల కుటుంబాలకి కార్టూన్ నెట్‌వర్క్ కార్టూన్ బీచ్, సీ వరల్డ్ చూసే అవకాశం
దాంతో బాటే Scooby-Doo ని వార్నర్ బ్రదర్స్ మూవీ వరల్డ్ దగ్గర కలుసుకోండి.
Yippee yeah!
2,500 వాచీలు
100 14" కలర్ టీవీలు
3000 టీ-షర్టులు
వేలాది బహుమతులు గెలుచుకోండి!
2000 ఇన్‌ఫ్లేటబుల్ కుర్చీలు
1000 బైసికిల్స్
100 Sony PlayStation
ఫ్రూటీ Scooby-Doo ప్యాక్ యొక్క ప్రత్యేకంగా గుర్తించబడిన 10 ఫ్లాప్స్‌ని కత్తిరించి, సేకరించండి.
స్టిక్కర్ వెనకగల కూపన్‌ని నింపండి, దానిని 10 ఫ్లాప్స్‌తో జతపరచి మాకు పోస్ట్ చెయ్యండి.
Frooti Scooby-Doo! & U in Australia
Mera Frooti fresh-n-juicy
FREE
Frooti Mango
Visit www.parleagro.com
everest/2003/PA/1 II

CHANDAMAMA (Telugu) **APRIL 2003**
Regd. with Registrar of Newspaper for India No. 1114/57

Registered No. TN/PMG(CCR)-590/03-05
Licensed to post without prepayment No. 373/03-05
Foreign - WPP. No. 374/03-05

